



# విజయభాను







విశాఖపట్నం, గురువారం 14-11-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 57 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## రఫేల్ రివ్యూ పిటిషన్లపై

# నేడు సుప్రీం తీర్పు..



సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీం కోర్టు గురువారం తీర్పు వెలువరించనుంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ కేఎం జోసెఫ్‌లతో కూడిన సుప్రీం బెంచ్ తీర్పును వెల్లడిస్తుంది. గత ఏడాది డిసెంబర్ 14న రఫేల్ ఒప్పందంపై ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్‌లపై మే 10న అన్ని పక్షాల వాదనలు విన్న మీదట సుప్రీం కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. న్యూఢిల్లీ : రఫేల్ ఒప్పందానికి క్లీన్ చిట్ ఇస్తూ బీజేపీ మాజీ నేతలు యశ్వంత్ తరువాయి 2లో..

## మరో సంచలన తీర్పు..



న్యూఢిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానం నేడు మరో సంచలన తీర్పు వెలువరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ యాక్ట్) తెస్తూ తీర్పును వెలువరించింది. సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని జస్టిస్‌లు ఎన్.వీ.రమణ, డీ.వై. చంద్రచూడ్, దీపక్ గుప్తా, సంజీవ్ ఖన్నాతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించింది. సీజేఐ కార్యాలయం సమాచార హక్కుచట్టం పరిధిలోకి వస్తుందంటూ 2010లో ఢిల్లీ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్, సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 4న తీర్పు ను రిజర్వ్‌లో పెట్టింది. పారదర్శకతలేని వ్యవస్థను ఎవరూ కోరుకోరు. పారదర్శకత పేరుతో న్యాయవ్యవస్థ నాశనమవ్వకూడదు అని విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్ అన్నారు.

2010లో ఈ అంశంపై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ ఏపీ షా(రిటైర్డ్), జస్టిస్‌లు విక్రమ్‌జిత్ సేన్, ఎస్ మురళీధర్‌తో కూడిన తరువాయి 2లో..

## ఇసుక అక్రమార్కులపై

# ఉక్కుపాదం

- అక్రమ నియంత్రణకు చెక్
- రెండేళ్లు జైలు శిక్ష. రెండు లక్షలు జరిమానా
- ఆంగ్లమాధ్యమం అమలుకు శ్రీకారం
- మొక్కజొన్న పంటకు మద్దతు ధర
- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు



అమరావతి : ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా, అధిక ధరలకు విక్రయిస్తే రెండేళ్ల పాటు జైలు శిక్షతోపాటు రూ.రెండు లక్షల జరిమానాలు విధించేలా నిబంధనలు సవరిస్తూ బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఏపీ కేబినెట్ పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా తరువాయి 2లో..

## సీఎం నిర్ణయాలు ప్రజల మంచి కోసమే

### మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి: రాష్ట్ర నుంచి పెట్టుబడులు వెళ్లిపోతున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఏ పెట్టుబడులు వెళ్లిపోయాయో చంద్రబాబు, లోకేష్ చెప్పాలని మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల కోసమే అని అన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగించే విధంగా సీఎం జగన్ పాలన ఉందని పేర్కొన్నారు. స్టార్టప్ ప్రాజెక్ట్‌పై సింగపూర్ మంత్రి ఈశ్వరన్ ప్రకటన చేశారని తెలిపారు. అదేవిధంగా సింగపూర్ కంపెనీలను ప్రాజెక్ట్‌పై పలు వివరాలు కోరినట్టు పేర్కొన్నారు. వాళ్లు చెబుతున్న ఆదాయం ఎలా వస్తుందో చూపించమన్నామని తెలిపారు. 15 రోజులు కిందటే ఈ విషయం చెప్పామని గుర్తు చేశారు. వాళ్ల దగ్గర సరైన తరువాయి 2లో..

## ఇసుక దీక్షకు మద్దతిస్తా

- జనసేనాని సంఘీభావం
- పవన్‌ను కలిసిన తెదేపా నేతలు



విజయవాడ: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను తెదేపా నేతలు కలిశారు. బుధవారం ఉదయం జనసేనాని నివాసానికి వెళ్లిన అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య రాష్ట్రంలో ఇసుక కొరత సమస్యపై చర్చించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు గురువారం విజయవాడలో చేపట్టనున్న ఇసుక దీక్షకు మద్దతు కోరారు. దీంతో జనసేన సంఘీభావం తెలుపుతుందని పవన్ చెప్పారని.. అందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పినట్లు తెదేపా నేతలు తెలిపారు.

### ప్రజా సమస్య పై పట్టుదలకు పోవద్దు: వర్ల

ఈ సందర్భంగా తెదేపా నేత వర్ల రామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇసుక కొరతతో 45 మంది ఆత్మహత్యలు చేసుకున్నారనీ.. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ఎంతమంది ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వం చలిస్తుందని వర్ల ప్రశ్నించారు. రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు - ఇసుక కొరతతో అష్టకష్టాలు పడుతున్నారనర్నారు. గత ప్రభుత్వం ఇసుకను ఎలా ఉచితంగా అందజేసిందో ... ఆ - విధానాన్నే అమలు చేయాలని కోరారు. ప్రజాసమస్యపై పట్టుదలకు, పౌరుషాలకు పోవద్దని ప్రభుత్వాన్ని కోరారు. చంద్రబాబు దీక్షకు మద్దతు తెలిపిన పవన్ కల్యాణ్ కు అభినందనలు తెలిపారు. వైకాపా మినహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతునూ కోరామని మాజీ తరువాయి 2లో..

## సీమాంతర ఉగ్రవాదాన్ని తుదముట్టించండి

- అయోధ్య తీర్పును అందరూ స్వాగతించారు
- శివసేన మోసం చేసింది..
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి



విశాఖపట్నం: వచ్చే ఏడాది భారత్‌లో నో మనీ ఫర్ టెర్రర్ మీద అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలనే యోచనలో ఉన్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన ప్రపంచ హోం మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారమిక్కడ ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాద సంస్థలకు నిధులు అందకూడదు అనే నినాదంతో మెల్‌బోర్న్‌లో సమావేశం జరిగిందని తెలిపారు. 71 దేశాలకు చెందిన అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ సమావేశాల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉగ్రవాదులకు నిధులు అందకుండా ఆపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అదే విధంగా ఉగ్రవాదులకు సహాయం చేసే బ్యాంకులేవైనా సరే వాటిపై చర్యలు తీసుకునేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో దాయాది దేశం పాకిస్తాన్ తీరును ఆయన ప్రస్తావించారు. పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. తరువాయి 2లో..



## హీరో రాజశేఖర్ కారుకు మరో ప్రమాదం

### సురక్షితంగా బయటపడ్డారు

వార్త 8వ పేజీలో..






# జిల్లాలో ఇసుకకు కొరత లేదు



- అందుబాటులోకి సుమారు 32 వేల మెట్రిక్ టన్నుల ఇసుక
- జిల్లాలో 8 నియోజక వర్గాల్లో 8 స్టాక్ పాయింట్ల ద్వారా సరఫరా
- ఇసుక వారోత్సవాలు 14 నుండి 21 వరకు
- స్టాక్ పాయింట్ల వద్ద రేటు కార్డులు
- ముడసర్లోవ ఇసుక స్టాక్ పాయింట్ తనిఖీలో కలెక్టర్ వినయ్ చంద్ వెల్లడి

విశాఖపట్నం: 458 జిల్లాలో ఇసుక కొరత లేదని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. బుదవారం ముడసర్లోవలోని ఇసుక స్టాక్ పాయింట్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరువాయి 2లో..

# ఎన్నెన్నో వర్ణాలు... రైవాడ అందాలు



దేవరాపల్లి : సందెపొద్దుల వేళ... రైవాడ జలాశయం అందాలు పర్యాటకులను అల రిస్తున్నాయి.

సాయంత్రం వేళలో ఈ ప్రకృతి అందాలను తిలకిం చేందుకు పర్యాటకులు తహ తహలాడుతున్నారు.

ఆకాశంలో వెల్లివిరిసిన అందాలు చూపరలను కను విందు చేస్తున్నాయి.



**వెనుకబడిన తరగతులకు నామినేటెడ్ పోస్టుల భర్తీకై బుధవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ మంత్రివర్యులు ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పలువురు బిసి మినిస్టర్లు, ఎమ్ఎల్ఏలు హాజరయ్యారు.**



**పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ప్రతిభ అవార్డులు వచ్చాయి. సీఎస్ఈ గ్రూపు విద్యార్థిని మహమ్మద్ ఎన్.ఫాతిమా, ఎంఎల్‌టీ విద్యార్థిని ఇ.శివలక్ష్మికి ప్రతిభా అవార్డులు వచ్చాయి. ఈ విద్యార్థులను, సిబ్బందిని కళాశాల ప్రిన్సిపాల్ జె.విజయ అభినందించారు.**

# ప్రతిభ అవార్డు గ్రహీత పూజశ్రీ



మాధవధార : మాధవధార ప్రాంతానికి చెందిన ఇంటర్ విద్యార్థి పప్పల పూజ శ్రీకి ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ విద్యాభూషన్ చేతుల మీదుగా మెరిట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ఉద్యోగుల్లో వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులను ఇస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన సందర్భంగా ఈ అవార్డును ఇస్తు న్నామని తెలిపారు. రైల్వే ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈమె తండ్రి ఈస్ట్ కోస్ట్ రైల్వేలో ఎల క్ట్రికల్ లోకో షెడ్డు లో విధులు నిర్వహిస్తున్నారు. అదేవిదంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ నాయకులుగా వ్యవహరిస్తున్నారు.

# ఈనెల 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

పెద్దాపురం : ఈ నెల 14 నుండి జాతీయ గ్రంథాలయ వారో త్సవాలు నిర్వహిస్తున్నామని పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నిర్వాహకులు ఏ.వి.వి.సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.52 వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాలు ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకూ నిర్వహిస్తున్నామని అన్నారు. 14 న బాలల దినోత్సవం, 15 న పుస్తక ప్రదర్శన, 16 న గ్రంథాలయ ఉద్యమ నాయకుల సమ్మేళనం, 17 న చిత్రలేఖనం, 18న కవి సమ్మేళనం, 19 న మహిళా దినోత్సవం, 20 న అక్షరాస్యత దినోత్స వంతో ముగింపు వేడుకలు జరుగుతాయని పెద్దాపురం శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ ఏ.వి.వి సత్యనారాయణ తెలిపారు.14 వ తేదీన వారోత్సవాలను పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభిస్తారని,సామర్లకోట పీఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు జ్యోతి ప్రజ్వలన చేస్తారని అన్నారు.ఈ వారోత్సవాలకు పట్టణ ప్రజలు,పాఠకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మాకవరపాలెం : నేటి నుంచి వారం రోజుల పాటు 52వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు మాకవర పాలెం గ్రంథాలయాధికారిణి వి.చంద్రకళ తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పుస్తక ప్రదర్శన, చదరంగం, చిత్రలేఖనం, వ్యాసరచన, నృత్య, కథలు, రంగవల్లికల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు స్థానిక గ్రంథాలయంలో సంప్ర దించాలని కోరారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించ లేకే బీజేపీపై ఎదురుదాడి

కొయ్యూరు : ప్రజాసమస్యలు పరిష్కరించమని బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేస్తే, వైసీపీ నాయకులకు చేతకాక ,బిజెపి పార్టీ నాయకులపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని మండల పార్టీ అధ్యక్షుడు కూడా నూకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన ఇసుక సమస్యపై నా, రైతు భరోసా కోసం వెబ్ లాండ్, ఆధార్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అలాగే మరుగుదొడ్ల బిల్లులు చెల్లింపులు, చెల్లించాలని అని, నిరసన కార్యక్రమం చేస్తే, సమస్యలు పరిష్కరించకుండా, వైసీపీ నేతలు, బిజెపి పార్టీ ని నాయకులను విమర్శించడం వారి చేతకానితనం అన్నారు. వైసీపీ చోటా నాయకులు అవినీతికి పాల్పడుతూ దోచుకుంటున్నారని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులు లోకుల గాంధీ పై బురద జల్లితే , ప్రజలు తిరగ పడతారన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకరాజు, ఓబిసి అధ్యక్షులు అప్పలరాజు, అరిమెల రాజు ,చంద్రరావు, పాల్గొన్నారు.



*మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ని మర్యాదాపురంకంగా కలుసుకున్న 20 వార్డు మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ , రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మన్యాల శ్రీనివాస్ చిత్రంలో వైకాపా నగర అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్*

# రౌడీ షీటర్లపై నిరంతర నిఘా

## జిల్లా పోలీసు సూపరెంటెండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి



శ్రీకాకుళం : రౌడీ షీటర్లపై నిరంతర నిఘా వహిస్తున్నట్లు జిల్లా పోలీసు సూపరెంటెండెంటు ఆర్.ఎన్.అమ్మిరెడ్డి తెలిపారు. బుధవారం టు టౌన్ పోలీసు స్టేషన్ లో ఆయన పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగళవారం సాయంత్రం నుండి ఒక సంఘటనపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నదని తెలిపారు. అందులో ఒక వ్యక్తిని బెట్లు తో చేతులతో హింసిస్తున్నట్లు వుందని, 2 టౌన్ పోలీసులు ఆ సంఘటనపై దర్యాప్తు జరిపి వారిని గుర్తించడం జరిగిందని తెలిపారు. అందులోని బాధితుడు గిరిజా రమణగా గుర్తించడం జరిగిందన్నారు. ఇతను జెనరేటర్ వ్యాపారం చేస్తుంటారని చెప్పారు. ఈ సంఘటన ఈ మధ్యకాలంలో జరిగినది కాదని, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ ననుసరించి 2017 మార్చిలో జరిగినట్లు కనుగొన్నామని తెలిపారు. ఇతను బెల్లాల కళ్యాణ చక్రవర్తి అనే వ్యక్తి నుండి 50 వేలు అప్పుతీసుకున్నాడని, అనుకున్న సమయానికి తీర్చలేకపోవడం, ఫోను లిఫ్టు చేయకపోవడం వంటి కారణాలతో రమణ అనే వ్యక్తిని కళ్యాణ చక్రవర్తి, పైల చంద్రశేఖర్ ఇలియాస్ కుగ్ ఫూ శేఖర్ అనే రౌడీ షీటర్ ద్వారా బెల్టుతోను, చేతులతోను ఉదయం 2 గం.ల నుండి మధ్యాహ్నం 11 గం.ల వరకు కొట్టి అతని ఇంటి వద్ద వదలడం వంటి చర్యలతో టార్చర్ చేయడం జరిగేదని తెలిపారు. అనంతరం కనకాల గిరిజా రమణ రూ.50 వేలు అప్పును కళ్యాణ చక్రవర్తికి తిరిగి తీర్చడం జరిగింది. ఇప్పుడు ఈ వీడియో వెలుగులోకి వచ్చిందని, దీనిపై దర్యాప్తు చేసి ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని విచారించగా, బెల్లాల కళ్యాణ చక్రవర్తి, పైల చంద్రశేఖర్ లు తాము చేసిన నేరాన్ని అంగీకరించారని తెలిపారు. వారిని నేరస్థులుగా అరెస్టు చేసి రిమైండ్ కి పంపడం జరిగిందని చెప్పారు. జిల్లాలో 550 మంది రౌడీ షీటర్లు వున్నారని, వీరందరిపై నిరంతర నిఘా వుంటుంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, లా అండ్ ఆర్డర్ వంటి సమస్యలు సృష్టిస్తే, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రౌడీ షీటర్ల ప్రొఫైల్స్ ను వారి ఆధార్ నెం.బర్లు, మొబైల్ నెంబర్లు తో అప్ డేట్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుంటే శిక్షార్హులని, ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# ఇసుక అక్రమార్కులపై ఉక్కుపాదం

ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒకటో తరగతి నుంచి 6వ తరగతి వరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలన్నింటిలోను ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. అదే విధంగా మొక్కజొన్న ధరలు పడిపోతుండటంపై కూడా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా వారం రోజుల క్రితం మొక్కజొన్న క్వింటాలు ధర రూ.2200 ఉండేదని.. ఇప్పుడు రూ.1500కు పడిపోయిందని వ్యవసాయ శాఖా మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరవాలని అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులకు నష్టం రాకుండా కొనుగోళ్లు జరపాలని నిర్ణయించారు. ఈ క్రమంలో సీఎం జగన్ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో బుధవారం మధ్యాహ్నమే విజయనగరం, కర్నూలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి అధికారుల సన్నాహాలు మొదలుపెట్టారు.

# రఫేల్ రివ్యూ పిటిషన్లపై నేడు సుప్రీం తీర్పు

సిన్హా, అరుణ్ శౌరి, సామాజిక కార్యకర్త ప్రశాంత్ భూషణ్‌లు ఈ పిటిషన్లను దాఖలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఫ్రెంచ్ కంపెనీ దసాల్ట్ ఏవియేషన్‌ల మధ్య కుదిరిన రఫేల్ ఒప్పందంపై విచారణ జరిపించాలని దాఖలైన పిటిషన్‌లను సుప్రీం కోర్టు గతంలో కొట్టివేసిన సంగతి తెలిసిందే. రఫేల్ యుద్ధ విమానాల ధరలు, ఇతర వివరాలతో కూడిన పత్రాలను సుప్రీం కోర్టు పరిశీలించిన మీదట ఈ ఒప్పందానికి సర్వోన్నత న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా రఫేల్ ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అప్పటి కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే.

# మరో సంచలన తీర్పు..

ముగ్గురు సభ్యుల ఢిల్లీ ధర్మాసనం.. సీజేఐ కార్యాలయం కూడా ఆర్టీఐ పరిధిలోకి వస్తుందని తన 88 పేజీల తీర్పులో పేర్కొంది. ఆర్టీఐ పరిధిలోకి సీజేఐ కార్యాలయాన్ని చేరిస్తే న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు విఘాతం కలుగొచ్చన్న సుప్రీంకోర్టు పిటిషన్‌ను కూడా ఈ సందర్భంగా ఢిల్లీ ధర్మాసనం తోసిపుచ్చింది. న్యాయవ్యవస్థకు సంబంధించిన సమాచారాన్ని ఆర్టీఐ చట్టం కిందకు తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కే జీ బాలకృష్ణన్‌కు ఢిల్లీ హైకోర్టు తీర్పు వ్యక్తిగతంగా పెద్ద ఎదురుదెబ్బగా పరిణమించింది. సీజేఐ కార్యాలయాన్ని ఆర్టీఐ చట్టం పరిధిలోకి తీసుకురావాలని కోరుతూ.. ఆర్టీఐ ఉద్యమకారుడు ఎస్ సీ అగర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును వెలువరించింది. ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ ఈ అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ధర్మాసనం నేడు తీర్పును వెలువరిస్తూ సీజేఐ కార్యాలయం ఆర్టీఐ పరిధిలోకి వస్తుందని తీర్పును వెల్లడించింది.

# సీఎం నిర్ణయాలు ప్రజల మంచి కోసమే

ప్రణాళిక లేక తామే ప్రాజెక్ట్ నుంచి ఉపసంహరించుకుంటామని వెల్లడించారని తెలిపారు. రాష్ట్రంలో ఇతర రంగాల్లో పెట్టుబడి పెడతామని వారు ప్రకటించారని చెప్పారు. కానీ చంద్రబాబు, లోకేష్‌లు 15 రోజుల తరువాత విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు. నాలుగు రోజులు ఆగితే రాష్ట్రానికి పెట్టుబడులు ఎంత ఎక్కువగా వస్తాయో చూస్తారన్నారు. పారదర్శకమైన పాలన అందిస్తేనే పెట్టుబడులు వస్తాయని వ్యాఖ్యానించారు. అందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పారదర్శకంగా పాలిస్తోందని చెప్పారు. రాజధానిలో టీడీపీ నేతలు పర్యటించి.. 95 శాతం ఎక్కడ నిర్మించారో చూపించాలన్నారు. చంద్రబాబు హయాంలోనే బీఆర్శెట్టి సంస్థ, మరో సంస్థ వెళ్లిపోయాయని బొత్స మండిపడ్డారు. మరి చంద్రబాబు దానికేం సమాధానం చెప్తారని ఆయన ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇసుక దోచుకుని.. ఇప్పుడు దీక్ష చేస్తాడట అని దుయ్యబట్టారు. ఉచిత ఇసుక అన్నావు, రాష్ట్రంలో ఎక్కడైనా ఉచిత ఇసుక ఇచ్చావా, చూపిస్తే తలదించుకుంటా అని బొత్స అన్నారు. చంద్రబాబు బాగా పాలిస్తే ఎందుకు ప్రజలు ఘోరంగా ఓడించారని బొత్స సత్యనారాయణ విమర్శించారు. పవన్ కళ్యాణ్ మట్టిలో కలిసిపోతారంటూ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడు.. ఆ ఆక్రోశం దేనికి రాజకీయాల్లో ఉండాల్సిన లక్షణమేనా అని బొత్స విమర్శించారు. పవన్ కడుపు మంట, ఆక్రోశం దేనికని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదవాలి.. కానీ పేదల పిల్లలు చదవకూడదా అని బొత్స మండిపడ్డారు. తమాషాలు చేస్తున్నావా.. నోరు నీకె ఉందనుకుంటున్నవా అని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ భాషపై పట్టులేకపోతే విద్యార్థులకు భవిష్యత్ ఎలా అని పవన్ కళ్యాణ్‌ను బొత్స ప్రశ్నించారు.

# సీమాంతర ఉగ్రవాదాన్ని తుదముట్టించండి

భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించడానికి డ్రగ్స్ విక్రయించి ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తుంది. దొంగ నోట్లను కూడా ముద్రించి ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ కారణంగా మనం అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది అని ఆయన వ్యాఖ్యానించారు.

శివసేన మోసం చేసింది..

మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన తప్పనిసరి పరిస్థితుల్లో పెట్టాల్సివచ్చింది. బీజేపీ పొత్తు ధర్మాన్ని పాటించి శివసేనతో పొత్తు పెట్టుకుంది. అయితే శివసేన మోసం చేసింది. నిజానికి బీజేపీ స్వతంత్రంగా పోటీ చేసి ఉంటే అత్యధిక స్థానాల్లో గెలిచి ఉండేది అని కిషన్‌రెడ్డి మహా రాజకీయాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. స్కూళ్ళు తెరిచాం, పర్యాటకులను అనుమతించాం. 90 శాతం జమ్మూ కశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం నెలకొంది. కేవలం18 పోలీసు స్టేషన్ల పరిధిలో ఉద్రిక్త వాతావరణం ఉందని చెప్పారు.

# ఇసుక దీక్షకు మద్దతిస్తా

మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రాథమికంగా అందరూ సానుకూలత వ్యక్తంచేశారని చెప్పారు. భాజపా, సీపీఎం, సీపీఐ, జనసేన... ఇలా అనేక పార్టీల నేతలను కలిసి సంప్రదింపులు జరిపినట్టు చెప్పారు. వారోత్సవాలతో ఒరిగేదేమీ ఉండదనీ. . పాత విధానం తీసుకొస్తేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అచ్చెన్నాయుడు అన్నారు. మరోవైపు, చంద్రబాబు చేపట్టబోయే దీక్షా ఏర్పాట్లను పలువురు తెదేపా నేతలు పరిశీలించారు. ఈ మేరకు విజయవాడలోని ధర్నా చౌకకు వెళ్లిన నేతలు అక్కడి పరిసరాలను పరిశీలించారు.

# జిల్లాలో ఇసుకకు కొరత లేదు

మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో స్ట్రీం (4 12 ) ఎగువ స్థాయి రీచ్ లేనందువలన శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల నుండి ఇసుక 8 నియోజక వర్గాలలోని స్టాక్ యార్డ్ లలో నిలువ ఉంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావడమైనదన్నారు. ఇసుక టన్ను ధర 375 రూపాయలుగా నిర్ణయించడమైనదని, రవాణా చార్జీలు ధర కిలోమీటర్ టన్ను కు 4.90 రూపాయలుగా నిర్ణయించినట్లు వివరించారు. సాక్ యార్డుల వద్ద రవాణా చార్జీలతో కలుపుకొని ప్రభుత్వం నిర్ణయించిన ధరలైన విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం ముడసర్లోవ స్టాక్ యార్డ్ వద్ద శ్రీకాకుళం ఇసుక టన్నుకు 375 రూపాయలు కాగా రవాణా చార్జీతో టన్నుకు 600 రూపాయలు, మొత్తం 975 రూపాయలు కాగా 3334.16. టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా ఇసుక ధర టన్నుకు 375 రూపాయలు కాగా, రవాణా చార్జీ టన్నుకు 1215 రూపాయలు మొత్తం 1590 రూపాయలని చెప్పారు. 11407.71. టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ఆయన చెప్పారు. నర్సీపట్నం నియోజక వర్గంలో నర్సీపట్నం స్టాక్ యార్డు వద్ద ఒక టన్నుకు 375 రూపాయలు కాగా రవాణా చార్జీ టన్నుకు 875 రూపాయలని చెప్పారు. మొత్తం 1250 రూపాయలని స్టాక్ పాయింట్ వద్ద 1504.35 టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. పాయకరావుపేట నియోజక వర్గంలోని నక్కపల్లి స్టాక్ యార్డ్ వద్ద టన్నుకు ఇసుకు ధర 375 రపాయలని, రవాణా చార్జీలతో టన్నుకు 775 రూపాయలని, మొత్తం 1150 రూపాయలని , 1475.80 టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. చోడవరం నియోజక వర్గంలో చోడవరం స్టాక్ యార్డ్ వద్ద టన్నుకు ఇసుక ధర 375 రూపాయలు కాగా, రవాణా చార్జీలతో టన్నుకు 1050 రూపాయలు కాగా, మొత్తం 1425 రూపాయలని, 540 టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు. అనకాపల్లి నియోజక వర్గంలోని అనకాపల్లిలో టన్నుకు ఇసుక ధర 375 రూపాయలు కాగా, రవాణా చార్జీలతో టన్నుకు 875 రూపాయలని, మొత్తం 1250 రూపాయలు కాగా 480 టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. భీమునిపట్నం నియోజక వర్గంలోని ఆనందపురం స్టాక్ యార్డు వద్ద(శ్రీకాకుళం ఇసుక) 375 రూపాయలు కాగా, రవాణా చార్జీలతో టన్నుకు 550 రూపాయలని మొత్తం కలిపి 925 రూపాయలని ఆయన పేర్కొన్నారు. యలమంచిలి నియోజక వర్గం అచ్యుతాపురం స్టాక్ యార్డు వద్ద ఒక టన్నుకు 375 రూపాయలు కాగా రవాణా చార్జీలతో కలిపి 925 రూపాయలని మొత్తం ధర టన్నుకు 1300 రూపాయలని ఆయన వివరించారు. ఆనందపుర, అచ్యుతాపురంలలో రెండు రోజుల్లో ఇసుక అందుబాటులోకి వచ్చుని ఆయన తెలిపారు.

ఇసుక కొనుగోలు చేయదలచిన వారు www.sand.ap.gov.in అనే వెబ్ సైట్లో ప్రతీ రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వెబ్ సైట్ ద్వారా ఇసుక కొనుగోలు చేసుకోవచ్చునని ఆయ చెప్పారు. వెబ్ సైట్ ద్వారా పొందిన అలాట్మెంటు ఆర్డరు ను మరియు ఆధార్ కార్డును తీసుకొని వెలితే స్టాక్ యార్డులో ఇసుకను పొందవచ్చునని ఆయన వివరించారు. వినియోగదారులు/కొనుగోలుదారులు తమ సొంత వాహనం ద్వారా గానీ లేదా స్టాక్ యార్డు లో రవాణా శాఖ ద్వారా అందుబాటులో ఉన్న వాహనం ద్వారా కిలోమీటర్ టన్ను ఒక్కంటికి 4.90 రూపాయలు మించకుండా వాహనమును అద్దెకు తీసుకొని మీ గృహమునకు తరలించుకొనవచ్చునని, స్టాక్ యార్డులో ఎలాంటి రుసుం చెల్లించవలసిన అవసరం లేదని, ఇసుకను కొనుగోలు చేసిన వారు తమ సొంత అవసరములకు వాడుకోవడం తప్ప తిరిగి అమ్మరాదని ఆయన వివరించారు. ఇసుక అక్రమ రవాణా చేయువారికి రెండేళ్ళు జైలు శిక్ష ఉంటుందని, శిక్షతో పాటు భారీ జరిమానా విధించేలా చట్ట సవరణ చేయాలని, ఇసుక అమ్మితే భారీగా జరిమానా విధించడంతో పాటు ఇసుక మరియు వాహనాలను సీజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు.

## బాలసదన్‌కి గ్యాస్ స్టౌవ్, దోమలనెట్‌లు పంపిణీ




భీమునిపట్నం: ఆదిలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారు బాలసదన్‌కు గ్యాస్ స్టౌ, దోమలనెట్ పంపిణీ చేసినట్లు భీమిలి స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాలసదన్ వార్డెన్ శశికళ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ విశాఖపట్నం, కంచరపాలెంలో ఉన్న ఆదిలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అప్పారావు, పుష్ప ల కుమారుడు విష్ణు వర్ధిత్ పుట్టిన రోజు సందర్భంగా బాలసదన్‌కు పెద్ద గ్యాస్ స్టౌ, దోమల నెట్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు చేసుకునే కంటే అనాథులకు ఈవిధంగా సహాయం చేయడంలో చాలా ఆనందంగా ఉంటుందని అన్నారు. అనంతరం పిల్లలకు బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బాలసదన్ సిబ్బంది పాల్గన్నారు.

## తాళపత్రగ్రంథాలు, రాజ్యాంగం తొలికాపీ చూసే అవకాశం



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని డాక్టర్ విఎస్.కృష్ణా లైబ్రరీలో గురువారం నుంచి పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్నట్టు గౌరవ లైబ్రేరియన్ ఆచార్య కె.విశ్వేశ్వరరావు తెలిపారు. ఈనెల 14వ తేదీనుంచి 20 వరకు జాతీయ లైబ్రరీ వీక్ సందర్భంగా ఈ పుస్తక ప్రదర్శన ఉంటుందన్నారు. ఎయు ఉపకులపతి ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి చేతుల మీదుగా ఈ పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తారన్నారు. నగరంలోని విద్యార్థులు, ప్రజలు, మేధావులు దీన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఎయులోని డాక్టర్ వివిఎస్.కృష్ణా లైబ్రరీని 1927లో స్థాపించారు. ప్రస్తుతం ఇక్కడ 5లక్షల 28వేల,728 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. 213 జర్నల్స్, 5 వేలకు పైగా ఈ జర్నల్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ పుస్తక ప్రదర్శనలో అరుదైన తాళపత్ర గ్రంథాలు, ఎంతో ప్రముఖమైన రాజ్యాంగం తొలికాపీ, అరుదైన పుస్తకాలు అందుబాటులో ఉంచారు. సంస్కృతం, తెలుగు, బెంగాళీ, పాళీ, ప్రాకృతం తదితర భాషల్లో ఎంతో విలువైన, అరుదైన తాళపత్ర,పేపర్‌మాన్‌స్క్రిప్ట్‌లు ప్రదర్శనలో ఉంచారు. లైబ్రరీ ప్రతీరోజు ఉదయం 8 గంటలనుంచి రాత్రి పది గంటల వరకు విద్యార్థులకు అందుబాటులో ఉంటుంది. విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు తదితరులు ప్రతి రోజు సుమారు 900 మంది ఈ లైబ్రరీలో చదువుకుంటుంటారు. లైబ్రరీ పరిసర ప్రాంతాలు, లోపల మొత్తం 30 సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. లేటెస్ట్ పుస్తకాలు ఎప్పిటికప్పుడు డిస్‌ప్లే చేస్తుంటారు. బ్రౌజింగ్ సెంటర్‌లో మొత్తం 40 కంప్యూటర్‌లు విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఇంటర్నెట్, వైఫై సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తానికి డాక్టర్ వివిఎస్.కృష్ణాలైబ్రరీ ఎంతో మంది మేధావులకు అండగా, సరస్వతీ నిలయంగా మారిందని చెప్పొచ్చు.





**ఉత్తర రైల్వే**

ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్ల ఆహ్వానం
టెండరు ప్రకటన నెం. 12/2019.2020 తేది: 13.11.2019

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ల మేనేజర్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.స | టెండరు నెం. | వివరణ | పరిమాణం | గడువు తేది |
|---|---|---|---|---|
| 01 | 07191132 | వేరింగ్ ప్లేటు | 9502 నెం.లు | 11.12.19 |
| 02 | 09192575 | కూలర్‌తో డియా 7/8 లాక్ బోల్ట్ | 14400 సెట్లు | 11.12.19 |
| 03 | 19190626ఎ | ప్రధాన గేర్ బేరింగ్ అమరికకు ఎల్ 558548/ఎల్ 558510 | 7 సెట్లు | 12.12.19 |
| 04 | 09192388 | ఎల్ టైప్ కంపోజిషన్ బ్రేక్ బ్లాక్ | 65150 నెం.లు | 19.12.19 |
| 05 | 09192048 | బోగి సెంటర్ పివోట్ దిగువున | 2014 నెం.లు | 20.12.19 |
| 06 | 09192050 | నారో & వైడ్ జా కొరకు సైడ్ ఫ్రేమ్ కీ | 62630 నెం.లు | 20.12.19 |
| 07 | 09192567 | కిట్ కొరకు కన్‌స్టెంట్ కాంటాక్ట్ పోలిరూథిన్ | 3278 సెట్లు | 20.12.19 |
| 08 | 09192319 | అడాప్టర్ (నారో జా) క్లాస్ - ఇ 6 ×11 | 34103 నెం.లు | 23.12.19 |
| 09 | 09192504 | కన్‌స్టెంట్ కాంటాక్ట్ పోలిరూథిన్ సైడ్ బేరర్ ప్యాడ్ | 6643 నెం.లు | 23.12.19 |
| 10 | 09192386 | ఆటోమేటిక్ ట్విస్ట్ లాక్ | 2949 నెం.లు | 24.12.19 |

గమనిక : అమ్మకందారులు పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. 3649/19

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


## ఆర్పీల వేతనం పెంచినందుకు హర్షం




భీమునిపట్నం: ఆర్పీల వేతనం పెంచినందుకు తగరపువలస జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్పీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా,రనీ హర్షం వ్యక్తం చేశారు. ఆర్పీలకు గౌరవవేతనం మూడువేల రూపాయలు నుండి పది వేల రూపాయలు పెంచిమాట నిలబెట్టుకున్నారనీ తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రంలో ప్రతీ ఇంట్లో పండగ వాతావరణం నెలకొనిఉందనీ అన్నారు. ఈ సందర్భంగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఫొటోకి పాలాభిషేకం చేసారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో భీమిలి, తగరపువలస ఆర్పీలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయులపై ఆంక్షలు తగదు



విశాఖ సిటీః కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత్రికేయులపై ఆంక్షలు విధించడం, పత్రికా స్వేచ్ఛను హరించడం ఎంతవరకు సబబని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రశ్నించింది. రెండురోజుల పర్యటనకు విశాఖపట్నం వచ్చిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి జి.కిషన్ రెడ్డికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్, కోశాధికారి బి.సీతారామమూర్తి ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ నగరశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. కేంద్రప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల యాక్ట్ 1955, వేజ్ విజన్ యాక్ట్ 1958ని రద్దు చేసి మీడియాను ఇబ్బందులకు గురి చేయగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2430 జీఓతో పత్రికా స్వేచ్ఛను హరించి వేసిందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మీడియా ప్రతినిధుల స్థితిగతులు మారడం లేదని వృత్తిపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆంక్షలతో ఆవేదనకు గురి చేయడం సరికాదన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతున్న మీడియాను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 2430తో ముఖ్యంగా జర్నలిస్టులు ఉద్యోగాలు చేయలేని పరిస్థితి ఉందని ఈ విషయమై అవసరమైతే కేంద్రం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టులకు పెన్షన్లు, వేతనాలు, గృహవసతి కల్పించడంతో వృత్తిపరంగా భద్రత ఏర్పర్చాలని కోరారు. దీనిపై కిషన్‌రెడ్డి స్పందిస్తూ జర్నలిస్టుల హక్కులకు భంగం వాటిల్లే విధంగా కేంద్రం వ్యవహరించదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 2430పై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డితో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

## చంద్రబాబుకు బంగారమ్మ పాలెం మత్స్యకార నేతల వినతి



అమరావతి : విశాఖ జిల్లా ఎస్ రాయవరం మండలం బంగారమ్మ పాలెంకు చెందిన మత్స్యకారుల సంఘాల నేతలు బుధవారం మాజీ ఎమ్మెల్యే వంగలమూడి అనిత నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలిశారు.

వేట నిషేధం వల్ల వాకపాడు పంచాయితీ, బంగారమ్మ పాలెం 2గ్రామాలకు చెందిన 3వేల కుటుంబాల వారు జీవనోపాధి కోల్పోయారని, 35రోజులుగా ఆందోళన చేస్తున్నామని వాపోయారు. వరాహ, శారదా నదుల స్వాధీనం, డ్రెడ్జింగ్ పేరుతో వేటకు వెళ్లకుండా నిరోధించడం, ఎన్ ఏవోబి నిర్మాణం వల్ల తమ భృతి పోయిందని ఫిర్యాదు చేశారు. జీవో 68తక్షణమే అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, పరిహారం చెల్లించేలా చూడాలని తమ వినతిలో తెలిపారు.

దీనిపై చంద్రబాబు స్పందిస్తూ, మత్స్యకారుల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందన్నారు. వారి సమస్యలను శాసన సభలో ప్రస్తావించి, పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. చంద్రబాబును కలిసినవారిలో మాజీ ఎమ్మెల్యే అనిత తోపాటు, మత్స్యకార సంఘాల నేతలు కారే అప్పలరాజు,వాసుపల్లి చంటి,కార్ తాతిలు, చొక్కా సోమేసు, కారే కృష్ణ, ఉమ్మడి గోవిందు,మైలపల్లి జగ్గారావు,బోడిపల్లి జగన్నాథం తదితరులు ఉన్నారు.

## ఏయూతో ఆర్ఐటి ఎంఓయూ

### సంయుక్త పరిశోధనలు

### విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి దిశగా సహకారం



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్ఐటి)అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్యవి.క్రిష్ణమోహన్, రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సత్యనారాయణలు సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా సంయుక్తంగా పరిశోధనలు నిర్వహణ జరపనున్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలకు కాంక్షిస్తూ సంయుక్త పరిశోధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. యూజీ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడం, విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాల నిర్వహణ జరుపుతారు.

## వరల్డ్ కప్ వాటర్ రాప్లింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా హరిత



విశాఖపట్నం : తూర్పు కనుమల్లో వచ్చే ఏడాది జరిగే ప్రపంచ కప్ వాటర్ రాప్లింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నగరానికి చెందిన న్యాయ విద్యార్థిని నాగనబోయిన హరిత నియమితులయ్యారు. ఈ మేరకు వాటర్ రాప్లింగ్ వరల్డ్ కప్ ఆర్గనైజింగ్ కమిటీ (డబ్ల్యు.ఆర్.డబ్ల్యు.సీ.ఓ.సీ) కన్వీనర్ కె.రంగారావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 2020 జనవరి మూడవ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన వాటర్ రాప్లింగ్ పాయింట్ కటిక జలపాతం వద్ద ఈ పోటీలు నిర్వహిస్తున్నటుల చెప్పారు. కటిక జలపాతంపై 2019 జనవరి రెండవ వారంలో మొదటి ప్రపంచ కప్ వాటర్ రాప్లింగ్ నిర్వహించినట్లు రంగారావు తెలిపారు. క్రీడాకారిణి హరతి తొలిసారిగా 2017లో కటిక జలపాతంపై రాప్లింగ్ చేశారు. 2019 జనవరిలో జరిగిన వరల్ట్ కప్‌లో పాల్గొని వరల్డ్ రికార్డు నమోదు చేశారు. రాప్లింగ్‌పై అనుభవం కలిగిన హరితను రెండవ వరల్డ్ కప్ బ్రాండ్ అంబాసిడర్‌గా డబ్ల్యు.ఆర్.డబ్ల్యు.సీ.ఓ.సీ. నియమించింది. హరిత నగరంలోని ఎన్.బి.ఎం. లా కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్నారు. అదే విధంగా ఆంధ్రా యూనివర్శిటీ దూర విద్యా కేంద్రం ద్వారా జర్నలిజం కోర్సు చేస్తున్నారు. బాస్కెట్ బాల్ క్రీడాకారిణి అయిన హరిత ఏ.యూ. ఇంటర్ యూనివర్శిటీ ప్లేయర్. సెయింట్ జోసఫ్ వుమన్స్ కాలేజీ స్పోర్ట్స్ కెప్టెన్‌గా కూడా సేవలు అందించారు.

## బిఓఎస్ ఛైర్మన్‌గా రాజేంద్ర కర్మాకర్

ఆంధ్రవిశ్వ కళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం బిఓఎస్ ఛైర్మన్‌గా ఆచార్య పి. రాజేంద్ర కర్మాకర్ నియమి తులయ్యారు. కర్మాకర్ పలు జాతీయ, అంత ర్జాతీయ సదస్సుల్లో పరి శోధన పత్రాలను సమర్పిం చారు. ఆయన నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు జరిగాయి.

## రాష్ట్రఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా కి ఘన సన్మానం



విశాఖపట్నం : ఈద్ ఏ మిలాదున్ నబి సందర్భంగా వైసిపి విశాఖ పార్లమెంట్ మైనార్టీ విభాగం ప్రెసిడెంట్ బర్కత్ అలి నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ అంజద్ బాషా పాల్గొని ముస్లింలు కు ఈద్ ఏ మిలాదున్ నబి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా మాట్లాడుతూ ముస్లింలకు 4% రిజర్వేషన్ కలిపిచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గ అని తర్వాత ముస్లిం ల మీద ప్రేమ తో ముక్య మంత్రి జగన్ తమ ప్రభుత్వం లో ముస్లిం అయిన తనకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ముస్లింలు పై తనకున్న అనుబంధాన్ని చాటుకున్నారన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమము ఒక ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం అని అన్నారు .ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ మైనార్టీ నాయకుడు ఫరూఖ్.మాజీ కార్పరేటర్ శ్రీధర్ పలువురు ముస్లిం మతపెద్దలు లో పాటు అధిక ముస్లిం మైనార్టీ నాయుకులు పాల్గున్నారు.

## గ్రామ సచివాలయ భవనాలు నిర్మించాలి

శ్రీకాకుళం: జిల్లాలో గ్రామ సచివాలయ భవనాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. గ్రామ సచివాలయ భవనాల నిర్మాణంపై రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీపై జిల్లా కలెక్టర్ నివాస్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఓలు, ఉపాధి హామీ ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం చక్కగా నిర్వహించడం జరుగుతుందని, తద్వారా మెటీరియల్ కాంపోనెంట్ క్రింద నిధులు లభ్యం అవుతాయన్నారు. ఈ నిధులను చక్కగా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీలో 622 గ్రామ సచివాలయాల భవనాలు నిర్మించాలని, అందుగాను పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. నాలుగు నెలల్లో అన్ని భవనాలు నిర్మించుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఉగాది నాటికి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేసి ఆదర్శంగా నిలవాలని కోరారు. చక్కటి కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి తదనుగుణంగా పనులు చేపట్టాలని తద్వారా సకాలంలో పనులు పూర్తి చేయగలమని అన్నారు. నవంబరు నెలలోనే అన్ని భవనాలకు సామూహిక శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ప్రకటించారు.

## ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీ

**హొటల్ యజమానికి అపరాధ రుసుము .. మళ్లీ తప్పుచేస్తే హొటల్ లైసెన్స్ రద్దు**
**శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్**



విశాఖపట్నంః గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్‌లో జోన్-3 రామ్‌నగర్‌లో 19వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఓ హొటల్‌లో ప్లాస్టిక్ బ్యాగ్‌లను, గ్లాసులను, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ స్ట్రాలు వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఆ హొటల్‌పై దాడి చేయగా నిషేధించబడిన ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఆ హొటల్ యజమానికి రూ. 5,000లు జరిమానా విధించబడింది. ఇంకోసారి మరలా ఇలా జరిగితే అపరాధ రుసుముతో పాటు లైసెన్స్‌ను రద్దు చేయడం కూడా జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో 19వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శానిటరీ మేస్త్రీ అప్పలరాజు, తదితర మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే గణేష్ కుమార్ చేయూత



కంచరపాలెం : మర్రిపాలెం 104 కూడలి వద్ద నున్న వైజాగ్ డిఫెన్స్ అకాడమీలో సీనియర్ కుక్ గా సేవలందించి ఇటివలే ఆనారోగ్యంతో మృతి చెందిన బాలాజీ కుటుంబానికి దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే గణేష్ కుమార్ చేయూతనందించారు ఈమేరకు బుదవారం ఉదయం వైజాగ్ డిఫెన్స్ అకాడమీ తన కార్యలయంలో బాలాజీ కుటుంబ సభ్యులకు ఏబై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గణేష్ కుమార్ , ఉషా రాణి చేతుల మీదుగా నగదును అందజేశారు . బాలాజీ (బిజిలి) కుటుంబానికి తనవంతు సహయ సహకారాలు అందజేస్తామని తెలిపారు . కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ లు కాదా భాస్కర్ రావు, శరత్, వెంకటరమణ, పాపా రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## అనుబంధం తెంచుకుంటే..

మహారాష్ట్ర రాజకీయంలో కొనసాగుతున్న మహా ఉత్కంఠకు తెరపడింది. ఎట్టకేలకు దాదాపుగా 20 రోజులుగా సాగుతున్న రాజకీయ డ్రామా ముగిసింది. మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన కు రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీ కూడా తగిన సంఖ్యాబలాన్ని కలిగి ఉన్న దాఖలాలను రాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీకి సమర్పించకపోవటంతో రాష్ట్రప తి పాలనకు సిఫార్సు చేయటంతో ఈ పరిణామం చోటుచేసుకున్నది. గత నెల అక్టోబర్ 23న శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటినుంచి మహారాష్ట్ర రాజకీయం రోజుకో తీరుగా నిన్నమొన్నటి దాకా కొనసాగి సోమవారం నుంచి గంటగంటకూ మారుతూ తీవ్ర ఉత్కంఠ రేపింది. క్షణక్షణానికి మారిన రాజకీయ సమీకరణాలకు ఒక్క మహారాష్ట్రనే కాదు, దేశం యావత్తూ ఆసక్తి గా గమనించింది. ప్రస్తుత పరిస్థితికి ఏఒక్కరో కారణమని చెప్పటానికి లేదు. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లుగా చివరికి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పర్చాలన్న ప్రజాకాంక్షకు భిన్నంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు అన్ని పార్టీలు కారణమయ్యాయి. ముఖ్యంగా సంఖ్యాబలంలో అతిపెద్ద పార్టీలుగా, గత ఎన్నికల నాటినుంచీ మిత్రపక్షాలుగా ఉన్న బీజేపీ, శివసేనలే ఈ దుస్థితికి కారణమని చెప్పక తప్పదు. భావజాల పరంగా బీజేపీ, శివసేనలు హిందుత్వ సారూప్యపార్టీలు అయినా బీజేపీ అనుసరిస్తున్న ఆధిపత్యధోరణితో ఏర్పడిన శివసేనకు ఏర్పడిన అభద్రతాభావమే ప్రస్తుత రాజకీయ సంక్షోభానికి ప్రధాన హేతువు. గత నెలలో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి అధికారం చేపట్టడానికి అవసరమైన మెజారిటీ రాలేదు. 288 స్థానాలున్న అసెంబ్లీలో బీజేపీ 105 స్థానాలు గెలుచుకొని అతిపె ద్ద పార్టీగా అవతరించగా, దాని మిత్రపక్షం శివ సేనకు 56 స్థానాలు దక్కాయి. ప్రధాన ప్రతిక్షాలుగా ఉన్న ఎన్‌సీపీ 54 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 44 సీట్లతో సరిపెట్టుకున్నది. ఇతరులు మరో 29 స్థానాలో గెలుపొంది గతంలో ఎన్నడూలేని రాజకీయ అస్థిరతకు పునాది పడింది. అక్టోబర్ 23న ఫలితాలు వెలువడిన నాటినుంచీ మిత్రపక్షాలుగా ఉన్న బీజేపీ, శివసేనల కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే విషయంలో ఏర్పడిన తగాదా రాష్ట్రపతి పాలన దాకా వచ్చింది. ఎన్నికలకు ముందునుంచే బీజేపీ శివసేన పార్టీలు సీట్ల పంపకంలోనూ, సర్దుబాటు విషయంలో నూ తీవ్రంగా ఘర్షణపడ్డాయి. అప్పటినుంచే దేశంలో ఎక్కడైనా కావచ్చు కానీ, మహారాష్ట్రలో బీజేపీ పెద్దన్న పాత్ర వహిస్తామంటే ఒప్పుకునేది లేదని తెగేసి చెప్పింది శివసేన. అన్నట్లుగానే ఫలితాల తర్వాత అధికారాన్ని సమంగా పంచుకోవాలని, ముఖ్యమంత్రి పదవి చెరి రెండున్నరేం డ్లు ఉండాలని శివసేన గట్టిగా కూర్చున్నది. ఎన్నికలకు ముందు ఇదే వాగ్దానంతో కలిసి పోటీ చేశామని, ఇప్పుడు కుదరదంటే సహించేది లేదని శివసేన పట్టుబట్టింది. ఈ పదవి పంపకం కోసం ఈ రెండు పార్టీలు గత పదిహేను రోజులుగా మంతనాలు జరిపాయి. ఎవరూ మెట్టుదిగకపోవటంతో చివరికి బీజేపీ చేతులెత్తేసింది. దీంతో శివసేనకు అవకాశం ఇస్తూ గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమిచ్చారు. కానీ అనుకున్న సమయంలోపు చర్చల తంతు ముగియకపోవటంతో మరింత సమయం ఇవ్వాలని శివసేన గవర్నర్‌కు విన్నవించింది. కానీ సమయం ఇవ్వటానికి నిరాకరిస్తూ ఎన్‌సీపీని ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించారు. దీనికి సంబంధించి స్థానికంగా, జాతీయస్థాయిలో చర్చలు కొనసాగుతుండగానే రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేస్తూ గవర్నర్ లేఖరాయటం, వెనువెంటనే కేంద్ర క్యాబినెట్ కూడా రాష్ట్రపతి పాలనకు నిర్ణయించటం ఆశ్చర్యకరం, గర్హనీయం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధుల పాలనే కొనసాగటం ప్రజాస్వామ్య స్ఫూర్తి. దీనికి విరుద్ధంగా ఏమి జరిగినా, ఏ రూపంలో జరిగినా ఆక్షేపనీయమే. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీకి రెండురోజుల సమయం ఇచ్చినా సంప్రదింపులకు సుదీర్ఘ సమయం ఉండింది. అయితే మిగతా పార్టీలకు గవర్నర్ ఆ సమయం ఇవ్వకపోవటం, ఎన్‌సీపీకి అయితే ఇచ్చిన గడువుకు ముందే రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయటం పూర్తిగా ప్రజాస్ఫూర్తికి విరుద్ధమైనదే. నిజానికి మరికొంత సమయం ఉంటే ఎన్‌సీపీ, కాంగ్రెస్, శివసేనలు ఏదో స్థాయిలో ఒకతాటిపైకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం పుష్కలంగా ఉన్నదనేది నిర్వివాదం. దశాబ్దాలుగా బీజేపీతో ఉన్న అనుబంధాన్ని తెంచుకొని కేంద్ర మంత్రిపదవి వదులుకొని ఎన్‌సీపీ, కాంగ్రెస్‌తో కలిసి నడిచే దిశగా శివసేన కదలటం గమనించ దగినది. ఈ పరిస్థితులన్నీ ఇంత స్పష్టంగా కనిపిస్తున్నా గవర్నర్ చర్య మాత్రం, దక్కితే అధికారం బీజేపీకి దక్కాలి లేదంటే లేదనే తీరుగా వ్యవహరించటం సరికాదు. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభానికి ప్రధాన కారణం బీజేపీనే అని చెప్పకతప్పదు. 2014 ఎన్నికల సందర్భంలోనూ సీట్ల పంపకం విషయంలో తలెత్తిన విభేదాలతో బీజేపీ, శివసేనలు విడివిడిగా పోటీ చేశాయి. గత ప్రభుత్వ హయాంలోనూ బీజేపీకి శివసేన బయటినుంచి మద్దతు ప్రకటించి, నిత్య అసమ్మతివాదిగా కొనసాగింది. ఒకానొక దశలో బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా విమర్శలు సంధించింది.

## ముగ్గురు తెదేపా నేతల్కు సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు

**- ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి - పబ్లిసిటీ స్టంట్ కోసమే చంద్రబాబు విమర్శలు**

**- చంద్రబాబుకు కావాల్సినంత ఇసుక ఇస్తాం - ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



అమరావతి : ఏపీ అసెంబ్లీ స్పీకర్ స్థానానికి అవమానం కలిగించేలా విమర్శలు చేసిన ముగ్గురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ నారా లోకేష్, ప్రభుత్వ మాజీ విప్ కూన రవికుమార్లకు సభా హక్కుల ఉల్లంఘన కింద నోటీసులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలిసి ఆయన మాట్లాడారు. మీదీ ఒక బతుకేనా...?, శాసనసభలో అంబోతు, దున్నపోతులా నిద్రిస్తున్నావ్... వాడు, వీడు అంటూ అసభ్య పదజాలంతో అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంను ప్రతిపక్ష నాయకులు అచ్చెన్నాయుడు, కూన రవికుమార్ దూషించారన్నారు. ఎమ్మెల్సీ నారా లోకేష్ కూడా లేఖల రూపంలో స్పీకర్ స్థానాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేశారన్నారు. స్పీకర్ గౌరవాన్ని భంగపర్చేలా వ్యాఖ్యలు చేసిన అచ్చెన్నాయుడు, లోకేష్, కూన రవికుమార్‌కు సభా హక్కుల ఉల్లంఘన కింద నోటీసులు ఇవ్వనున్నట్లు చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

సంక్షేమ పథకాల అమలులో ఏపీ రోల్ మోడల్ ప్రతి బుధవారం నిర్వహించే ప్రభుత్వ, పార్టీ సమన్వయ సమావేశం అసెంబ్లీలోని వైసీపీపీ కార్యాలయంలో నిర్వహించామని ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సహా 25 వైసీపీ ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం, సెర్ప్ కార్యక్రమాల అమలుపై చర్చించామన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అస్తవ్యస్తంగా అమలు చేశారన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఇటువంటి అవకతవకులకు అడ్డుకట్ట వేస్తూ, ఉపాధి హామీ పథకానికి చెందిన ప్రతి రూపాయి కూడా పేదలకు అందజేయాలన్నది సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. మహిళా సంఘాలను రాజకీయ సభలకు వినియోగించకుండా వాటిని ఆర్థికంగా బలోపేతం చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ప్రతి బుధవారం నిర్వహించే ప్రభుత్వ-పార్టీ సమన్వయ సమావేశంలో అన్ని శాఖలపైనా ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఇసుక కొరత నివారణకు గురువారం నుంచి ఇసుక వారోత్సవాలు నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్న ఇంగ్లీష్ మీడియం పేద విద్యార్థులకు ఎంతో మేలు కలుగు చేస్తోందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వంటి నేత దేశంలోనే లేరన్నారు. తమ నాయకుడికి వస్తున్న ప్రజామోదాన్ని చూడలేక...విపక్షం లేనిపోని ఆరోపణలు చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్ కోసమే తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఆమోదయోగ్యమైన సలహాలను ప్రతిపక్షం ఇస్తే స్వీకరిస్తామని, పబ్లిసిటీ స్టంట్ కోసం అర్థరహితమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్ట చేశారు.

**చంద్రబాబుకు కావాల్సినంత ఇసుక ఇస్తాం... (ఎమ్మెల్యే మ్లాది విష్ణు)..**

సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వానికి వస్తున్న ప్రజామద్దతను చూడలేక, అసూయ, ఈర్ష్య, దుగ్ధతోనే విపక్ష నేత చంద్రబాబునాయుడు కొంగ జపం, దొంగ దీక్షకు దిగుతున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. ఇసుక మాఫియాను పెంచి పోషించింది విపక్షమేనన్నారు. ఇసుక కొరత మానవ తప్పిదమంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఇసుక అక్రమంగా తరలించేవారిని, అధిక ధరలకు విక్రయించేవారిని ఏనాడయినా జైలుకు పంపిస్తామని చట్టం చేశారా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రతిపక్షంగా విఫలమై... చంద్రబాబునాయుడు రోడ్డెక్కుతున్నారన్నారు. రాజకీయాల్లో లంబు, జంబుగా టీడీపీ, జనసేన పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షా 25 వేల టన్నుల ఇసుక ప్రస్తుతం స్టాక్ యార్డుల్లో అందుబాటులో ఉందన్నారు. 2 లక్షల టన్నుల ఇసుకను అందుబాటులో ఉంచాలని సీఎం జగన్ ఆదేశించారని, ఇందుకోసమే గురువారం నుంచి ఇసుక వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

చంద్రబాబు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, కావాల్సినంత ఇసుక సరఫరా చేస్తామని ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆఫర్ ఇచ్చారు.

## విశాఖ కమిషనర్ ఆఫ్ పోలీస్ ను కలిసిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు



విశాఖపట్నం : స్థానిక సి.పి కార్యాలయం నందు విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజీవ్ కుమార్ మీనా ను నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ విశాఖపట్నం జిల్లా కోశాధికారి డాక్టర్ పద్మజ రాణి, ఎంప్లాయిస్ విభాగం జిల్లా అధ్యక్షురాలు లిల్లీ ఫ్లొరెన్స్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ బొకేతో కమీషనర్ ను సన్మానించారు. కమిషనరేట్ పరిధిలో ఉన్న చర్చిలకు, క్రైస్తవులకు సహాయం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. వివిధ అంశాలతో కూడిన మెమోరండంను సమర్పించడం జరిగింది.

## ఈ నెల 20 న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

శ్రీకాకుళం : ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వార్షిక సర్వ సభ్యసమావేశాన్ని ఈ నెల 20 వ తేదీన నిర్వహించ న్నట్లు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి.వీరభద్ర స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.నారాయణమూర్తి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.ఎస్.ఆర్.ఎస్.ప్రకాశరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీ ఉదయం 9.00 గం.లకు జిల్లా పరిషత్ ఎదురుగా గల అంబేద్కర్ భవనంలో సమావేశాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. కేంద్ర ˊప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, ప్రైవేటు సంస్థలు తప్పక హాజరు కావాలని కోరారు.

## సమయం కవి

### 'స్వర్ణ మందిరం'

సిరపూదుల చిన్నది
భలే, భలే గున్నది రంజుభలేగున్నది
అదినా ఇంటి పేరు అన్నది
స్వర్ణ మంజిరినన్నది
సోకు మీద ఉన్నది
స్వర్ణ మందిరం లాంటి
బ్యాడీ బిల్డింగ్ ఉన్న దానినన్నది
నా కనురెప్పలు ఆర్పనివ్వకుండ ఉన్నది
అయస్కాంతంనన్నది
స్వర్ణమంతా ఉన్నది
నా స్వర్ణ మందిరంలో అన్నది ...॥సిర॥
గజ్జెలు కట్టింది గల, గల లు మ్రోగిస్తున్నది
నర్తకినన్నది - నాట్యమాడుచున్నది
దాహం - దాహం గున్నదంటేను
గుటకలు వేస్తున్నావు
నీ దాహం తీరుస్తానన్నది
జాప్యం చేస్తేను పై అంతస్తుకు ఎక్కుతానన్నను
స్వర్గ సీమ తారలల్లా!
నాలానే తల్క్ - తల్క్‌నుంటరు
పై రుచులకు ఎగబాకరనేల
వాళ్లు అదే పనిలో ఉంటరు
బిజీ - బిజీగ ఉంటరు
కాల్‌షీట్ ఉన్నదా అన్నది ...॥సిర॥
ఆ, కట్టె, ఆ, కట్టు చీరనిండా పువ్వులే;
ఏ పువ్వుని ముద్దెట్టాలో తెలియకున్నది
గగన కుసుమమై మెరియాడుచున్నది
జ్యూవెల్లరీ షాపులల్లా! దీని ముందు
భళాదూర్ అన్నవి
ఆ, చూపుల్లో - కైపులు
ఆ, ఒంపుల్లో - సోంపులు
ఆ, గెంతుల్లో - తకదినలు
తల్చుకుంటే - తనివి తీర్చుకోవాలని ఉన్నది ...॥సిర॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 77029771293

## పంచాంగం

మాసం : కార్తీక; తిథి : విదియ రా.7.32; రోహిణి రా.11.17; వ.వ.3.02ల 4.41; తె.వ.4.55ల — గురువారం 14-11-2019

**మేషం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **వృషభం** : కొంతమంది సూటిపోటి మాటలు పడ టం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు.సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజి స్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. **మిథునం** : మీరు చేసే పను లకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యు లకు బహుమతులను అందజేస్తారు. **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహుమతులను అందజేస్తారు. మీలోని శక్తి సామ ర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు, లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యో గస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అను కూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరు ద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. **ధనుస్సు** :వ్యాపా రాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యా లను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించˊకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యం తరరాలెదుర్కోవలసి వస్తుంది. **కుంభం** : చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

## మేలుకో శ్రీకృష్ణా..

### సంకీర్తన



శ్రీరంగడి అనుగ్రహం కోరి వ్రతమాచరించిన గోదాదేవి.. ముప్పయ్ పాశురాలతో స్వామిని మనసారా కీర్తించింది. శ్రీకృష్ణుడి లీలలను, ఆయన చూపిన మాయలను మనోహరంగా వర్ణిస్తూ గోపికలను వ్రతానికి సన్నద్ధం చేస్తుంది. తొలి ఏడు పాశురాల గురించి గతంలో తెలుసుకున్నాం. ఈ వారం మరిన్ని విశేషాలను తెలుసుకుందాం.

గోపికా బాలికలను లేపుతూ గోదాదేవి కృష్ణుడి అంతఃస్వరూపాన్ని వివరిస్తోంది. ఎనిమిదో పాశురంలో మూడో గోపికాబాలికను నిద్ర లేపుతూ- తూరుపు తెలవారుతోంది. గేదెలు చిరుమేత కోసం బయట పచ్చిక బయళ్లలో తిరుగాడుతున్నాయి. నువ్వు తప్ప మిగిలినవారందరూ స్వామి సేవకై సిద్ధపడుతున్నారు.. అని తొందరపెడుతుంది. తొమ్మిదో పాశురంలో నాలుగో గోపిక దాకా స్థితప్రజ్ఞుడికి ఉండాల్సిన యాతమావస్థ, వ్యతిరేకావస్థ, ఏకేంద్రీటయావస్థ, వశీకారావస్థల గురించి వివరి స్తోంది. దీనిని ఎలా పొందాలో కూడా చెబుతోంది. పదో పాశురంలో అత్యంత సౌందర్యవతి అయిన ఐదో గోపిక గురించి వివరిస్తుంది. ఈమె కోసం కృష్ణుడు కూడా అనేక తిప్పలు పడుతూ ఉంటాడు. కానీ ఆమె ఒక అలౌకికమైన స్థితిలో ఉంటుంది.

కృష్ణుడికి కూడా స్పందించదు. పరమయోగులకు మాత్రమే సాధ్యమైన అలాంటి అలౌకిక స్థితిని పొందిన ఆ గోపికను నిద్ర లేవమని గోదాదేవి ప్రార్థిస్తుంది. పదకొండో పాశురంలో ఆరో గోపిక బాహ్య సౌందర్యంతో పాటుగా అంతఃసౌందర్యాన్ని కూడా గోదాదేవి వర్ణిస్తుంది. పన్నెండో పాశురంలో రామాయణం ప్రతీకగా జీవిత రహస్యాలను వివరిస్తూ..

లోకవిలక్షణమైన సాత్త్విక నిద్ర నుంచి లేవమని గోపికను గోదాదేవి ప్రార్థిస్తుంది.

ఇక ఎనిమిదో గోపికను నిద్ర లేపటానికి పదమూడో పాశురంలో గోదాదేవి ప్రయత్నిస్తుంది. ఈ గోపిక అతి సుందర నేత్రి. ఈ నేత్రములు బాహ్య ప్రపంచాన్ని చూస్తాయి.

కానీ అంతః ప్రపంచాన్ని చూసే నేత్రాలు వేరే ఉంటాయని ఇందులో చెబుతుంది. పధ్నాలుగో పాశురంలో తొమ్మిదో గోపికను నిద్ర లేపడానికి ప్రయత్నిస్తుంది. ఈ గోపికకు నేర్పుగా మాట్లాడగలిగిన చాతుర్యముంది. అందరి కన్నా ముందు లేస్తానని చెప్పింది. కానీ మేల్కొనదు.

దీని వెనకున్న రహస్యం గురించి ఈ పాశురంలో గోదాదేవి వివరిస్తుంది. పదిహేనో పాశురంలో ఆ నల్లనయ్య ఎంత బలవంతుడో గోపికలకు చెబుతుంది ఆండాళ్. కువలయాపీడమనే బలిష్ఠమైన ఏను ను స్వామి ఎలా చంపాడో వివరిస్తుంది. ఆ స్వామి విశేషాలను కీర్తిస్తూ వ్రతాన్ని అచరిద్దామంటూ పదో గోపబాలికను మేల్కొలుపుతుంది. పదహారో పాశురంలో గోపికల సమేతంగా నందగోపుని ఇంటి చేరుతుంది.

భవన ద్వారాలు తెరవవలసినదిగా స్వామివారి ద్వారపాలకులను కోరుతుంది. పదిహేడో పాశు రంలో లోనికి ప్రవేశించిన గోపికలు స్వామిని వేనోళ్లా కీర్తిస్తూ మేల్కొలిపే ప్రయత్నం చేస్తారు. ముల్లోకాలను కొలిచే స్వామి నిదురవీడి మేల్కొనమంటూ స్తుతిస్తారు. పద్దెనిమిదో పాశురంలో నీళాదేవిని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తారు గోపికలు.

నీ మేనత్త కుమారుడైన శ్రీకృష్ణుడిని మేల్కొలిపేందుకు వచ్చామని చెప్పుకుంటారు. తలుపు తీయమని కోరుతారు.

పంతొమ్మిదో పాశురంలో నీళాదేవి, శ్రీకృష్ణుడు ఇద్దరినీ మేల్కొలపాలని దృఢంగా నిశ్చయించుకుంటారు.

కృష్ణుడి మాయలను మరోసారి వర్ణిస్తారు. మా కోసమైనా నీ భర్తను ఒక్కక్షణం విడిచిపెట్టొచ్చు కదమ్మా అంటూ నీళాదేవిపై నిష్టూరాలాడతారు. ఇరవయ్యో పాశురంలో దేవతలను ఆ స్వామి ఎలా కాపాడాడో కీర్తిస్తుంది ఆండాళ్. అలాంటి స్వామిని చూసే అవకాశం ఇవ్వమంటూ నీళాదేవిని నిద్ర నుంచి మేల్కొనమంటుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**CHANGE OF NAME**

I, YANDAMURI SURYA (Old Name) W/O YANDAMURI VEERA VENKATA RAMANA Residing at D.No. 16-39-1, ROAD NO. 2, BALA VENKATNAGAR, SAMBA MURTHY NAGAR, KAKINADA, EAST GODAVARI, AP changing my name from YANDAMURI SURYA (OLD Name) to YANDAMURI SURYA KANTHAM (New Name) W/o.YANDAMURI VEERA VENKATA RAMANA henceforth I am being called as **YANDAMURI SURYA KANTHAM** (New Name) for all purposes.

## ఇసుక రీచ్‌ల పరిశీలన

నాతవరం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇసుక రీచ్‌లను పరిశీలించామని నాతవరం తహాశీల్దార్ జిటి.శ్రీనివాస్ చెప్పారు. బుధవారం జలవనరులశాఖ ఏఇ రవికుమార్‌తో కలిసి తాండవ నదీ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. తాండవ నదీ తీరాలను పరిశీలించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE VII ADDL.DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**A.S.219/2018**

**Between:**
**Rentala Veerabhadra Rao ...Petitioner/Appellant**
**And:**
**Alluri Seetharama Raju ...Respondent/Respondent**

**NOTICE**

**To**
**Alluri Seetharama Raju**
**S/o. Late Soma Raju, Hindu,**
**aged about 81 years, Resident of # 5-B, Sri Gayatri Estates, Chinna Waltair Junction, Visakhapatnam.**

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above case against you Respondent and the same stands posted to **21-11-2019** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**P.Surya Narayana**
**T.Sriharsha**
**Advocates**
**B.Radha Krishna** Jr.Advocate
**Visakhapatnam**
**Cell No: 9533705790**

## రూ. 23 లక్షలతో ఆర్అండ్‌బి రోడ్లు మరమత్తులు



దేవరాపల్లి : మండల పరిధిలోని ఆర్అండ్‌బి రోడ్లు మరమత్తు పనులు జరుగుతున్నాయని ఆర్ అండ్ బి ఎ ఈ. బి వి. కృష్ణారావు తెలిపారు. సుమారు రూ. 23 లక్షలతో మండలంలోని 100 కిలోమీటర్లు మేర మరమత్తు పనులు జరుగుతాయన్నారు. బుధవారం దేవరాపల్లి -కాశీపురం రోడ్లులో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. దేవరాపల్లి, తారువా, వాకపల్లి, సమ్మిద రోడ్డులో ఈ పనులు జరుగుతాయన్నారు.

## ఈ నెల 17న సీఎం యానాం రాక

యానాం : ఈనెల 17 ఆదివారం పుదుచ్చేరి సీఎం మీ నారాయణ సామి యానాం రానున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మీడియాకి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై అధికారులతో సమావేశం నిర్వహిస్తారని, అదేవిధంగా ప్రజల సమస్యలపై ప్రజలతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తిరిగి పుదుచ్చేరి బయలుదేరి వెళ్లి నున్నట్లు మంత్రి తెలిపారు.

## చైల్డ్ లైన్ దోస్తీ వారోత్సవాలు ప్రారంభం



యానాం :ఉమా ఎడ్యుకేషనల్ ,టెక్నికల్ సొసైటీ వారు నిర్వహిస్తున్న చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి 20 వరకు చైల్డ్ లైన్ దోస్తీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక జిక్రియా నగర్ లోని చైల్డ్ లైన్ కార్యాలయంలో డైరెక్టర్ ఎస్‌వి. రెడ్డి విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ దోస్తీ వారోత్సవాల్లో బాలికల యొక్క అభివృద్ధి, రక్షణ, బాల్య వివాహాలు తదితర అంశాలు వుంటాయి.

## కార్పొరేషన్ల రుణాలకు 2129 దరఖాస్తులు

గొలుగొండ : వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం 2129 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసినట్లు గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్‌రాజు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బిసిలకు సంబంధించి ప్రభుత్వం 60 యూనిట్లు కేటాయించగా, 1328 మంది దరఖాస్తులు చేశారన్నారు.

ఎస్సీ కార్పొ రేషన్‌కు 78 యూనిట్లకు గాను 301 మంది, కాపు కార్పొరేషన్‌కు 134 యూనిట్లకుగాను 323 మంది, ఎస్టీ కార్పొరేషన్‌కు 129 యూనిట్లకు గాను 28 మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసినట్లు తెలిపారు.

# అనంతగిరిలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంపెట్టాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.నరసయ్య



ఇంటర్మీడియట్ పరిక్షా కేంద్రం అనంతగిరిలో ఏర్పాటు చేయాలని రిలేనిరహార దీక్ష చేస్తున్న యస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.నరసయ్య

అనంతగిరి : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతగిరి తాహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.నర్సయ్య, మరియు గిరిజన సంఘం మండల కార్యదర్శి సీవేరి కొండలరావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరిక్షా కేంద్రం అనంతగిరిలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. వసతి గృహము అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరారు. విద్యార్థునులకు మరుగుదొడ్లు నిర్మించాలని వారు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేయాలని కోరారు లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నాగులు ఎస్ఎఫ్ఐ నాయకులు ఈశ్వరరావు మోహనరావు అప్పల రాజు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక దాడులు



పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్ మెంట్) కాకినాడ వారి ఆదేశముల మేరకు పెద్దాపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, కాకినాడ సౌత్ స్టేషన్ సిబ్బంది మరియు కాకినాడ ఎన్‌ఫోర్స్‌మెంట్ కాకినాడ సిబ్బందులతో కలసి జగ్గయ్యపేట పెద్దాపురం మండలములలో ప్రత్యేక దాడుల నిర్వహించడమైనది. ఈ దాడుల్లో జగ్గయ్యపేట మండలం నరేంద్రపట్నం గ్రామంలో బుట్టల బాబూరావు అను వ్యక్తిని 10 లీటర్ల నాటు సారాయి తో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది. మరియు పెద్దాపురం మండలం మర్లావ గ్రామంలో నడిగట్ల చిన్నా అను వ్యక్తిని 10 లీటర్ల సారాయి తో పట్టుకుని అరెస్ట్ చేసి ఇరువురుని రిమాండ్‌కి పంపించడమైనది.

ఈ దాడుల్లో పెద్దాపురం స్టేషన్ తాతారెడ్డి, మరియు జి.శ్రీనివాసరావు, మురళీ మోహన్‌రావు, తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీ సాయి సరిగమప లలితకళా తోరణ దేవాలయం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సంబరాలు



విశాఖసిటీ : శ్రీశ్రీ సాయి సరిగమప లలితకళా తోరణ దైవాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న బాలల దినోత్సవ సంబరాలలో భాగంగా స్థానిక క్వీన్స్ మేరీ ప్రాథమిక పాఠశాల. ఓల్డ్ పోస్టాఫీస్‌లో విద్యార్థనీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పిల్లల భాద్యత అన్న అంశం మీద డ్రాయింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేయడం జరినది. సుమారు 170 మంది విధ్యార్థులకు పలకలను, నోటు పుస్తకాలను, బిస్కెట్లని అందించడం జరిగినది. బాలల దినోత్సవ సంబరాలు కార్యక్రమాలకు మాకు పూర్తి సహాయ సహకారాలను అందించిన మా డిస్ట్రిబ్యూటర్లు గుప్తా బ్రదర్స్. ..వి.కె.ఎమ్.ఎల్ బుక్ షాప్ సీతమ్మ ధార...జ్యోతి బుక్ డిపో.కల్యాణి ఏజెన్సీస్, రవి బుక్ షాప్...విశాలాంధ్ర స్లేట్ ఇండస్ట్రీ (పూర్ణ మార్కెట్)...సురభి ప్లాస్టిక్ ...కస్యప్ డిపార్టుమెంటు స్టోరు (సీతమ్మ ధార) వారీ సహాయ సహకారాలతో కార్యక్రమాలను నిర్వహించ గలిగిండుకు మా మీద నమ్మకం విశ్వాసం ఉంచి మా కార్య క్రమాలలో భాగస్వామ్యం వహించిన మా డిస్ట్రిబ్యూటర్లకు హృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూ. ...సరిగమప కార్యక్రమం నిర్వహణకు అనుమతిని సహాయ సహకారాలను అందించిన క్వీన్ మేరీ ప్రధాన ఉపాధ్యాయులు అంట్యాకుల త్రినాద్‌కి,

సహ ఉపాధ్యాయ సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

# నర్సాపురంలో ఇసుక రీచ్ ప్రారంభం



నర్సాపురంలో ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : మండలంలోని నర్సాపురం గ్రామ శివారులో ఇసుక రీచ్‌ను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ బుధవారం ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొని ఇసుక రీచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎం.పిడీవో దుర్గా శ్యామ్ సుందర్, డెప్యూటీ తహసీల్దారు ఎం. రాజా, వివిధ శాఖల అధికారులతో పాటు వై.సి.పి నాయకులు పల్లా నరసింగరావు, ఏడువాక సత్యారావు, బొడ్డేడ సూర్య నారాయణ, దొడ్డి హనుమంత రావు, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, మొల్లి సోమునాయుడు, ఓరుగంటి నెహ్రూ, ఎన్.దేముడు, శరగడం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెల్లుబికిన.. సప్త స్వరాలు
## ఉల్లాసంగా రోటరీ బాలోత్సవ్ శాస్త్రీయ, లలిత సంగీత పోటీ





సంగీత పోటీల్లో పాల్గొన్న బాలలు

విశాఖపట్నం : సప్త స్వరాలు పెల్లుబికాయి. బాలల దినోత్సవం సందర్భంగా 'బాలోత్సవ్-2019' పేరిట రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పోర్ట్ సిటీ వైశాఖి జల ఉద్యానవనంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల సాంస్కృతిక పోటీల మూడో రోజైన బుధవారం సాయంత్రం బాలల శాస్త్రీయ, లలిత సంగీత విభాగాల్లో మొత్తం 28 మంది పోటీ పడ్డారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో సోలో, బృందాలుగా పోటీలు నిర్వహించారు. సంస్థ పబ్లిక్ ఇమేజ్ ఛైర్మన్, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల జాతీయ మాసపత్రిక ముఖ్య సంపాదకులు బిఆర్ విక్రమ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలు ఆద్యంతం ఉల్లాసపూరిత వాతావరణంలో జరిగాయి. ప్రముఖ తబల కళాకారుడు బి. రాజారావు, శ్రీ వాణి శర్మ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించార్ను.

రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పోర్ట్ సిటీ పూర్వపు అధ్యక్షులు పిళ్లై, బాలోత్సవ్ ఛైర్మన్ కమల్ బెయిడ్, అధ్యక్షురాలు ఇందిర వడ్డమాని, కార్యదర్శి డి. విశ్వేశ్వర వర్మ, తదితరులు లాంఛనంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు 'స్వచ్ఛభారత్' అంశంపై చిత్రలేఖనం, సమాజ సేవలో విద్యార్థుల పాత్ర అనేఅంశంపై వక్తృత్వం, రక్తదానం చేయండి-ప్రాణాలు కాపాడండి అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరుగుతాయి.

పై అంశాల్లో సిద్ధపడి పోటీల్లో పాల్గొనదలచినవారు 9948540155, 9059 582180 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని నిర్వాహకులు సూచించారు.

## దివీస్ కంపెనీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుట



భీమునిపట్నం : భీమిలి మండలం గుడివాడ పంచాయతిలో దివీస్ కంపెనీ వారు గుడివాడ గ్రామంలో పూలవనం అభివృద్ధి పనులను దివీస్ జనరల్ మేనేజర్లు ఎస్.దేవేంద్రరావు మరియు ఎమ్.రమేష్‌బాబులు ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు ఈఎస్ నాగరాజు, గ్రామ పంచాయితీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



దేవరాపల్లి : మండలంలోని వాలాబు గ్రామంలో ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ సి హెచ్. సుబ్బలక్ష్మి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి వాటి పనితీరును సమీక్షించారు. అనంతరం దేవరాపల్లి గ్రామ సభలో పాల్గొన్నారు. అదే విధంగా నాగయ్యపేట, కాశీపురం గ్రామ సభలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారి, మండల విద్యాశాఖాధికారి సి.హెచ్. రవీంద్ర బాబు పాల్గొన్నారు.

## జీతాల పెంపుపై విఓఏల హర్షం

ఎస్.రాయవరం : మండలంలోని గ్రామ గ్రామాలలో జగన్‌కు వెలుగు విఓఏలు జేజేలు పలికినట్లు వెలుగు ఎపీఎం శ్రీనివాసరావు తెలిపారు. అన్ని గ్రామాల్లోనూ జగన్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించి తమ కృతజ్ఞతలను తెలియజేశారన్నారు. అనంతరం మండల కేంద్రమైన రాయవరం విఓఏలు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో 69మంది విఓఏలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రంథాలయాల వారోత్సవాలు

చీడికాడ: ఈనెల 14వతేదీ గురువారం నుండి 20వతేదీ వరకు 52వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వడ్డాది శాఖా గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు పలు పోటీలు, పుస్తక ప్రదర్శనలు నిర్వహించి ముగింపు రోజున విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

## చమ్మచింతలో 120 సారా ప్యాకెట్లు పట్టివేత

నాతవరం : మండలంలోని చమ్మచింత గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన సారా ప్యాకెట్లును స్వాదీనం చేసుకున్నామని నాతవరం ఎస్సై జె.రమేష్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు చమ్మచింత గ్రామానికి చెందిన కండేపల్లి అప్పలనర్స ఇంటి వద్ద 120 సారా ప్యాకెట్లను గుర్తించినట్లు తెలిపారు. ఈమెపై కేసు నమోదు చేశామన్నారు.

## హర్షిత్ సాయి మణికంఠ 6వ పుట్టినరోజు వేడుకలు



భీమునిపట్నం : భీమిలి వాస్తవ్యులు రాంభుక్త ప్రభాకర్ నాయుడు వై.యస్.ఆర్.సి.పి.విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బార్య దేవి ల ప్రథమ పుత్రుడు హర్షిత్ సాయి మణికంఠ 6 వ పుట్టిన రోజు సందర్భంగా మన కుటుంబం చారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. వీరికి వుయ్‌కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించండి

నాతవరం : గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి అక్కడ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డిని విశాఖపట్నంలో కలిసి కోరినట్లు ఒబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.విక్రమ్ తెలిపారు. 2004 సంవత్సరంలో జిల్లాలో కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామంలో ఉన్న అల్లూరి స్మారక ప్రదేశాన్ని పరిశీలించారన్న విషయాన్ని గుర్తు చేసినట్లు తెలిపారు. మరలా రూరల్ ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆయన్ను కోరినట్లు తెలిపారు.

# మీడియా స్వేచ్ఛను హరించే జీవోలను రద్దు చేయాలి

**- కాకినాడ కలెక్టరేట్ ఎదుట ఏపీడబ్ల్యుజెఎఫ్ ధర్నా - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**




పెద్దాపురం : మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2430, 938 జీవోలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) తూర్పుగోదావరి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం కాకినాడ కలెక్టరేట్ ఎదుట జిల్లా నుండి భారీగా తరలివచ్చిన జర్నలిస్టులతో ధర్నా చేపట్టారు. రాస్తారోకో నిర్వహించి పత్రిక స్వేచ్ఛను కాపాడాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా బయల్దేరి జిల్లా కలెక్టర్ ఎం. మురళీధర్ రెడ్డికి ఫెడరేషన్ బృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్ రాజు, జిల్లా అధ్యక్షులు అల్లుమల్లు ఏలియా, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాం గానికి విరుద్ధంగా మీడియా స్వేచ్ఛను హరించే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2430, 938 జీవోలు ఉన్నాయన్నారు. మీడియా గొంతు నొక్కే జీవోలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులు ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మున్నీ, హరి, ఏపిబిజేఏ కార్యదర్శి బంగ్రరాజు, ఫెడరేషన్ జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, జిల్లా జాయింట్ సెక్రటరీ వి.రవికుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి కర్రి ధర్మరాజు, కాకినాడ సిటి అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి గోపి, ఫెడరేషన్ నాయకులు వంశీ, సూర్యనారాయణ, జెడి శ్రీనివాస్,రెడ్డిబాబు,రమణ, షేక్ ఉస్మాన్ బాషా, రాజావొమ్మంగి ధర్మరాజు, సుదర్శన్, వుండ్రు సత్యనారాయణ, షేక్. వల్లీ, బింధాని సురేష్, రమేష్,భాస్కర్, సుకుమార్,శ్రీనివాస్ పసలపూడి పండు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మల్లాడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొండబాబు



యానాం : పితృవియోగంతో బాధపడు తున్న పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ను బుధవారం స్థానిక ఎర్ర గార్డెన్స్ లోని మంత్రి నివాసంలో మంత్రి మల్లాడి ని కలుసుకుని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండ బాబు) అనంతరం మంత్రి తండ్రి స్వర్గీయ సూర్యనారాయణ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రాజ కీయ నాయకులు తదితరులు మంత్రిని పరా మర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# గ్రామాభివృద్ధికై సహకరించండి

**శిక్షణా తరగతుల్లో స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరావు**



పరవాడ : మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో బుధవారము గ్రామఅభివృద్ధి ప్రణాళికలపై సచివాలయం సిబ్బందికి, గ్రామవాలంటీర్లుకు మరియు అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. దీంట్లో భాగంగా వాడ చీపురుపల్లి పంచాయితీ పరిదిలోనిర్వహించినశిక్షణా తరగతులుకు ముఖ్య అతిథిగా స్పెషల్‌ఆఫీషర్ ఎన్.కోటేశ్వరావు హజరైన్నారు. అనంతరము అయన మాట్లడుతూ గ్రామఅభివృద్ధికై సచివాలయం అధికారులు, వాలెంటర్లీ మరియు గ్రామస్థాయి అదికార్లు సహ కరించాలనీ కోరారు. దీనిపై శిక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీ విస్తరణాఅదికారి పద్మజ మాట్లడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్క అధికారి భాగస్వామి కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బురదరాజు, బూసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా చేయు వాహన యజమానులు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

విశాఖపట్నం : ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో బుధవారం లారీ ఓనర్స్ అని ఎయషన్ ప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నం మాట్లాడుతూ ఇసుక రవాణా చేయు వాహనములను వరుస క్రమంలో మొదట వచ్చిన వారినే మొదలు పంపాలని తెలియజేశారు. జిల్లాలో అన్ని స్టాక్ యార్డ్ ప్రదేశాలలో రవాణా చారలు తెరిపి ఫ్లెక్సీ బోర్డులను ప్రదర్శించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఇసుక రవాణాకి చిన్న లారీలను మాత్రమే అనుమతిస్తామని తెలియజేశారు. ఇసుక రవాణా చేయు వాహనములకు తప్పని సరిగా జె.పి.ఎస్. పరికరముల అమర్చవలెను. ఇసుక రవాణాకు ఉపయోగించు వాహనములను వెబ్ సైటు నందు నమోదు చేసుకోవాలని, నిబంధనలను అతిక్రమించిన లారీ యజమానుల పై కఠిన చర్యలు తెసుకోనబడునని తెలియజేయడమైంది.

ఈ సమావేశములో మోటారు వాహన తనిఖీ దారులు వి.వి.కోటేశ్వరరావు, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు ఇసుక వారోత్స వాలు నిర్వహిస్తున్నందున ఇసుక రవాణా చార్జీలు తెలియ జేసే ఫ్లెక్సీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# 20, 21 తేదీల్లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం




విశాఖపట్నం : ఎన్నో సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా వేస్తున్న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఈనెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు బీచ్ రోడ్డులోని సీపెరల్ క్యాంటీన్ వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక నైర్మన్ అల్లిపిల్లి ఎల్లాజీ పేర్కొన్నారు. బుధవారం విజేఎఫ్ ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అల్లిపిల్లి యల్లాజి మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుంచి మత్స్యకారుల నాయకులు, రాజకీయ నాయకులు, పురప్రముఖులు హాజరవు తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలకు హాజరవుతున్న ప్రజలందరికీ అల్పాహారం, మధ్యాహ్నం విందు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, మత్స్యకారుల కీవన విధానాన్ని ప్రతిబింబించే ప్రదర్శన జాలరి భాగవతం వంటి జానపద కార్య క్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కేక్ కటింగ్ చేసి సుమారు 1500 నుంచి 2 వేల మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేస్తారన్నారు. ఎంపీ ఎంవివి, ఎమ్మెల్యే వాసుపల్లి, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, అక్రమాన్ని విజయనిర్మల, విశాఖ తూర్పు నియోజకవర్గ వైకాపా నాయకులు ఈ కార్యక్రమంలో అతిధులుగా హాజరవుతారన్నారు. ముఖ్యంగా మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. సుమారు 50 నుంచి 60 లక్షల రూపాయల ఖర్చుతో బోటు నిర్మాణం జరుగుతుందని అలాంటి బోటు ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగితే ప్రభుత్వం కేవలం 6లక్షల నష్టపరిహారాన్ని అందివ్వటం విచారకరమని, ఆ పరిహారాన్ని 25 లక్షలకు పెంచాలని ఆయన కోరారు. ఫిషింగ్ హార్బర్ లో ఉన్నటువంటి 700 బోటు లకు డీజిల్ పై సబ్సిడీ ఇవ్వాలని కోరారు. డీజిల్ పై సబ్సిడీని 15 రూపాయల వరకు ఇవ్వాలన్నారు. చేపల వేట నిషే కాలంలో మత్స్యకారులకు ప్రతి ఒక్కరికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ఇవ్వాలన్నారు. తుఫానుల సందర్భంలో చేపలవేటకు వెళ్లిన బోట్లు నిలపటానికి అనుగుణంగా మరిన్ని మినీసందర్భంలో చేపలవేటకు వెళ్లిన బోట్లు నిలపటానికి అనుగుణంగా మరిన్ని మినీ జెట్టి లను నిర్మించాలని, ఫిషింగ్ హార్బర్ లో ఉన్నటువంటి రోడ్లను పునర్నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .ఈ సమావేశంలో లో సంఘం ప్రతినిధులు డాక్టర్. ఏ. అప్పారావు, కె. ధనరాజు, ఉమ్మిడి చిన్న అప్పన్న, బడే గౌరీశ్వరి, నాయుడు, మణికంఠ, శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిడార్ సంస్థ ఆధ్వర్యంలో పేదరికం నిర్మూలన అనే అంశంపై అనుసంధాన సదస్సు



విశాఖసిటీ : స్థానిక డా.లంకపల్లి బుల్లయ్య కళాశాల బ్లాక్ 4 సమావేశమందిరంలో బుధవారం గాంధీ సెంటర్ డా.లంకపల్లి బుల్లయ్య కళాశాల సహకారంతో సిడార్ సంస్థ ఆధ్వర్యంలో పేదరికం నిర్మూలన అనే అంశంపై మేధావులతో ఆర్థిక వేత్తలతో ఒక పరస్పరాభిప్రాయ అనుసంధానం సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడార్ సంస్థ అధ్యక్షుడు ఆచార్య కె.సి.రెడ్డి మాట్లాడుతూ పేదరికం వలన ఆర్థిక అసమానతలు ఉత్పన్నం కావచ్చు నని, పేదరికం నిర్మూలన కోసం వ్యవస్థీకృత, నిర్మాణాత్మక మార్పులు అవసరం అని, ప్రభుత్వాల తోడ్పాటు ముఖ్యంఅని వివరిస్తూ, కెన్యా దేశంలో పేరెంట్స్ అసోసియేషన్ వారు నియామకం చేసిన ఉపాధ్యాయుల వలన మాత్రమే ఉత్తమ ఫలితాలు వస్తున్నాయి అని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య రొక్కం రాధాకృష్ణ మాట్లాడుతూ నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ (1998) సంక్షేమ అర్థ శాస్త్రం పై పరిశోధన లకు ప్రాధాన్యత ఇస్తే (( 2019) నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ వి బెనర్జీ, ఎస్తేర్ డోఫ్లలు పేదరికం నిర్మూలన కోసం ప్రయోగాత్మకంగా వారు ప్రపంచ దేశాలలో పరిశోధన చేసారని ఆఫలితాలు భారతదేశంలో ఉన్న పేదరికం నిర్మూలన కోసం ఎంతవరకు ఉపయుక్తంగా ఉంటాయి అని సమగ్రంగా వివరించారు. ఆంధ్ర. విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కె.వి.రమణ మాట్లాడుతూ పేదరికం నిర్మూలన కు సంబంధించిన మూడు అంశాలు తెలిపారు.అవి ప్రయోగాత్మక పద్ధతి, ప్రవర్తన పద్ధతి, కార్ల్ మార్క్స్ పద్ధతి అనుసరించడం అవసరమని చెప్పారు. ఆచార్య హరినారాయణ ఈ అంశంపై కూలంకషగా ఉదాహరణ పూర్వకంగా అభిజిత్ వి బెనర్జీ, ఎస్తేర్ డోఫ్లె రచించిన "పూర్ ఎకనామిక్స్" గ్రంథం పై సమగ్ర పరిశోధన పత్రం చదివారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డా జి మధుకుమార్ గారు పారిశ్రామిక వేత్త గా తన సంస్థ ఉద్యోగుల పనితీరు ఎలా ఉంటుందో వివరిస్తూ పేదరికం స్వభావం, దానికి దారి తీసే పరిస్థితులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ మేధావులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలి

**లక్ష్మీపురంలో విద్యార్థుల అవగాహన సదస్సులో చోడవరం ఎస్ఐ లక్ష్మీనారాయణ**




సమావేశంలో మాట్లాడుతున్న చోడవరం ఎస్ఐ లక్ష్మీనారాయణ

చోడవరం : విద్యార్థులు పాఠశాల దశ నుంచే మంచి నడివడిక, క్రమ శిక్షణ అలవరచుకోవాలని చోడవరం ఎస్.ఐ, లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి.శేసగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని, అనవసర వాటి జోలికి పోకుండా భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యంపై అవగాహనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడమ్స్ వెంకటరావు, రిటైర్డు మిలటరీ అధికారి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరతను నివారించాలి



చీడికాడ : ఇసుక కొరతను నివారిం చాలని, టన్ను ఇసుక వందరూపాయలకే ఇవ్వాలని సీపీఎం డిమాండ్ చేసింది. చీడికాడ తహశీల్దార్ నకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీపీయం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వెంకన్న మండలం కార్యదర్శి రొంగలి దేముడు నాయుడు, నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ వలన రాష్ట్రంలో 85వేల మందికి 5 నెలలు నుండి పనులు దొరకక నిర్మాణ రంగంలో సంక్షోభం ఏర్పడిందని అన్నారు. దాదాపుగా 50 బిల్డింగ్‌వర్కర్స్ చనిపోవడం జరిగిందిన అన్నారు. ప్రభుత్వం ఇసుక 375 రూపాయ లకు అమ్మాలని నిర్ణయం తీసుకుందని రాష్ట్ర చరిత్రలో ఇసుకను తూకం వేసి అమ్మిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఒకే నిర్మాణ రంగంపై 40 రకాలుగా పనిచేసేవారు వస్తువుల తయారీ దారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం పున పరిశీలన చేయాలని, ఇసుక కొరతను లేకుండా చర్యలు తీసు కోవాలని, ఉచిత ఇసుక విధానం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంటా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటిముందు ధర్నా చేస్తున్న వెలుగు ఆర్పీలు




విశాఖసిటీ : వెలుగు ఆర్పీ లను తొలగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో పెందుర్తి మండలం రాంపురం గ్రామములో పెందుర్తి శాసనసభ్యులు' అన్నంరెడ్డి అధీప్‌రాజు ఇంటి ముందు ధర్నాకు దిగిన వెలుగు ఆర్‌పిలు. ఎమ్మెల్యే ఇంట్లో వెళ్లి ధర్నా చేస్తున్న వెలుగు ఆర్‌పిలు.... ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించడానికి భారీగా రాంపురం తరలి వస్తున్న వెలుగు ఆర్‌పిలు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు: జి అప్పలరాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా డ్వాక్రా మహిళల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వెలుగు ఆర్పీ లను రాష్ట్ర ప్రభుత్వం అర్ధాంతరంగా తొలగించే ప్రయ త్నం చేయడం బాధాకరమన్నారు అన్నారు!: ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని' వెనక్కి తీసుకోకపోతే ఆందో ళన ఉధృతం చేస్తామని అప్పలరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెలుగు ఆర్‌పిలు ఎమ్మెల్యే ఇంట్లో ఆందోళనకి నిరసన వ్యక్తం చేశారు. ధర్నాలో పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన వెలుగు ఆర్ పిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 23 నుంచి పిల్లలకు గ్రహణం మొర్రి ఉచిత శస్త్ర చికిత్సలు




విశాఖపట్నం : ఈ నెల 23 నుంచి 26 వరకు విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గరలో గల పి.ఆర్.ఎస్.భవనంలో ఉన్న తిరుమల ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు ముత్తూట్ పపచన్ ఫౌండేషన్, ముత్తూట్ పపచన్ గ్రూప్ స్టేట్ హెడ్ శుభ్రాన్స్ పండా తెలియజేసారు. బుధవారం విజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ సామాజిక భాద్యత కార్యక్రమంలో భాగంగా పెదవి చీలిన గ్రహణంమొర్రి పిల్లలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు గత 15 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. భారతదేశం లో ప్రముఖ క్లస్ట్ కేర్ సంస్థ భాగస్వామ్యం తో తిరుమల ఆసుపత్రిలో అత్యుత్తమ నైపుణ్యం గల మిషన్ స్మైల్ వైద్యుల చే అత్యంత సురక్షితంగా శస్త్ర చికిత్సలు పిల్లలకు చేస్తున్నామని అన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన పిల్లల తల్లిదండ్రులు 9441909862, 8330918527, 9912708690 అనే ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు. శస్త్ర చికిత్సకు హాజరైన పిల్లలకు ఉచితంగా స్కానింగ్ పరీక్షలు, శస్త్ర చికిత్స, రవాణా సౌకర్యము, భోజన వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తిరుమల ఆసుపత్రి డా. కె. కల్యాణ్ కాంత్, డాక్టర్ వేంకటేష్, ప్రతినిధి సయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వారిచే ప్లాస్టిక్ రహిత సంచులు విడుదల

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం లయన్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని,పర్యావరణమును కాపాడాలన్న ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ రహిత సంచులను తయారు చేసి క్లబ్ జోనల్ చైర్మెన్ శ్రీమతి పర్వత.జానకీదేవీ ఆద్వర్యంలో అన్నవరం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు సమక్షంలో విడుదల చేసి భక్తులకు పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ నాయకులు పర్వత.రాజబాబు,నరహరశెట్టి.సూర్య ప్రకాష్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అన్నవరం రోటరీ క్లబ్ వారిచే వాటర్ బాటిల్స్ పంపిణీ

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం రోటరీ క్లబ్ వారిచే మంగళవారం సత్యదేవుని గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు వాటర్ బాటిల్స్ ఉచితంగా దేవస్థానం వారి ఆధ్వర్యంలో పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దాసరి.శ్రీనివాస్,సెక్రటరీ భాస్కరరావు మరియు రోటరీ సభ్యులు రవి మాష్టారు, గంటసాల.వెంకట్,వేణు, వీర్ల.సూరిబాబు,రమణమూర్తి, కేశవరాజు,డాక్టర్ శ్రీకాంత్, తాతయ్య దొర,ఆరై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల ధర్నా




కాకినాడ : కార్మిక చట్టాలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం వి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందించే పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్మికులకు ప్రకటించిన ప్రకారం పంచాయతీ కార్మికులకు కూడా నెలకు 18వేల రూపాయలు వేతనం చెల్లించాలన్నారు.ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఇవ్వాలని కోరారు. జీవో 132, 142 అమలుచేయాలన్నారు. పంచాయతీ లో టెండర్ విధానం రద్దు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఆంగ్లమాద్యమం నిర్ణయం హర్షనీయం నక్కా రాజశేఖర్



కాకినాడ : ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధన అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహనరెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షనీయమని మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నక్కా రాజశేఖర్ అన్నారు. సీఎం జగన్ నిర్ణయంత్రో ప్రతీ పేద విద్యార్ధి ఆంగ్లమాద్యంమంలో పట్టు సాధించి ఉన్నత శిఖారాలను అధిరోహించేందుకు మార్గం సుగమనం అవుతుందన్నారు.సీఎం జగన్ నిర్ణయానికి పూర్తి మద్దతునిస్తూ స్వాగతిస్తున్నట్లు రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో నిరుపేదవర్గాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందినవారేనని వారికి ఉన్నత విద్య అందకుండా కొంత మంది స్వార్ధపరులు భాషాభిమానం అనే ముసుగులో రాజకీయం చేయడం సరికాదన్నారు.ఆంగ్ల మాద్యమాన్ని వ్యతిరేకిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ ముఖ్యమంతి చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ,పలు అధ్యాపక, ఉపాధ్యా, ఉద్యోగుల పిల్లలు( వారసులు) ఎక్కడ చదువుతున్నారోచెప్పాలనిడిమాండ్‌చేసారు.అలాగే ఈనెల15న తలపెట్టనున్న స్కాలర్ షిప్‌ల దీక్షపై సాంఘిక సంక్షేమశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ హామీ మేరకు వాయిదా వేయడం జరిగిందన్నారు..ఈ సమావేశంలో డి. దుర్గాప్రసాద్,ఎన్.భాస్కర్, సరోజని,రమణి,బి.శ్రీను,బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# మాట తిప్పని మడం తిప్పని నాయకులు జగన్




కోటవురట్ల: మాట తిప్పని మడం తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. బుధవారం వెలుగు విఒఎలలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం విఒఎలు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గని మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేస్తున్నారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటికి నెరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, వెలుగు ఏపిఎం రమాకుమారి, ఎంపిడిఒ సువర్ణరాజు, తహశీల్దార్ రామారావు, విఒఎలు పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో అన్యమత ప్రచార కీర్తనలపై పోలీసులకు ఫిర్యాదు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యదేముని సన్నిధిలో కార్తీకమాసం సంధర్భంగా ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భజన కీర్తనలను ఏర్పాటు చేయడం పరిపాటి.

అయితే గత 3 రోజుల క్రితం ఏర్పాటు చేసిన భజనలో ఇరిపాక గ్రామానికి చెందిన అనిమిరెడ్డి.నగేష్,నటరాజు బక్త బృందం వారు ఆలపించిన భజనలో అన్యమత ప్రచార చేసారంటూ కొన్ని ప్రసార మాధ్యమాలలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రతిచర్యలకు దేవస్థానం వారు సిద్ధం అయ్యారు ఈ వ్యవహారం పై ఈవో చాంబర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. .అయితే ఒక పత్రికలో మతాలు వేరైనా దేవుడొక్కడే అనే అర్ధం స్ఫురించేలా అన్యమతాన్ని పరోక్షంగా ప్రస్తావించి ఉంటారని కావాలని చేసి ఉండరని అది పొరపాటున జరిగి ఉంటుందని వివరణ ఇచ్చినప్పటికీ చెడు ప్రయాణం చేసినంత త్వరగా మంచి ప్రయాణం చేయదు అనే రీతిలో అప్పటికే అన్యమత వార్త దావాణలంలా వ్యాపించడంతో దేవస్థానం అధికారులు నిజానిర్ధారణ చేసి ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాలని పోలీసులకు పిర్యాదు చేసారు.ఈ వ్యవహారంలో భజన బృందం వారు వారి కీర్తనలో అన్యమత ప్రస్తావన తెచ్చినట్లు ఋజువయితే ఇకపై దేవస్థానంలో అటువంటి వారిపై నిషేధం విధిస్తామంటూ ఈవో వేంద్ర.త్రినాధరావు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎస్ఐ మురళీమోహన్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టుచున్నారు.

# ఫిషింగ్ బోటుకు రంధ్రం

## ప్రాణాలను కాపాడుకొనేందుకు ఒడ్డుకు బోటు



అచ్యుతాపురం : నడి సముద్రంలో ఫిషింగ్ బోటుకు రంధ్రం పడటంతో బోటులో ఉన్న మత్స్యకారులు ప్రాణాలను కాపాడుకొనేందుకు ఒడ్డుకు చేర్చిన ఘటన బుధవారం పూడిమడక సముద్రతీరంలో చోటుచేసుకుంది . విశాఖ ఫిషింగ్ హార్బర్ కు చెందిన ఫిషింగ్ బోటు చేపలవేట కు సముద్రంలోకి వెళ్లారు . చేపలవేట చేస్తుండగా బోటుకు రంధ్రం పడటంతో బోటులో ఉన్న మత్స్యకారులు ప్రాణాలను కాపాడుకొనేందుకు బోటులోకి వస్తున్న నీరును తోడుతూ తీరం వైపు బోటును నడిపిస్తూ పూడిమడక తీరానికి బోటు చేరుకున్నట్టు స్థానికుల తెలిపారు.

# మీడియా స్వేచ్చను హరించే జిఓలను రద్దు చేయాలి

**-కలెక్టరేట్ ఎదుట ఏపిడబ్ల్యూజెఎఫ్ ధర్నా**
**-కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

కాకినాడ: మీడియా స్వేచ్చను హరించే విధంగా గత నెల 30న ప్రభుత్వం విడుదల చేసిన 2430, 938 జిఓలను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజెఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం ఉదయం పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మురళీధర్‌రెడ్డికి అందజేసారు.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్‌రాజ్, జిల్లా అధ్యక్షులు అల్లుమల్లు ఏలియా, ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్‌లు జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన పాత్రికేయులతో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే పాత్రికేయుల గొంతు నొక్కే విధంగా ఈ రెండు జివోలను తీసుకొచ్చారని వారు విమర్శించారు.ఈ జిఓలను తక్షణం రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరి, ఎస్‌కె.మున్నీ, ఏపిబిజెఏ జిల్లా కార్యదర్శి బంగారు రాజు, పెద్దాపురం డివిజన్ అధ్యక్షులు అధికారి, జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, జిల్లా జాయింటు సెక్రటరీ రవి, ప్రచార కార్యదర్శి ధర్మరాజు, నగర అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి గోపి, యూనియన్ నాయకులు వంశీ, హసన్, సూర్యనారాయణ మాస్టర్, రామరాజు, జె.డి.శ్రీనివాస్, సూర్యనారాయణ, రెడ్డిబాబు, షేక్ ఉస్మాన్ భాషా, లక్ష్మీనారాయణ, రాజవొమ్మంగి రామరాజు, సుదర్శన్, ఉంత్రు సత్యనారాయణ, షేక్ వల్లీ, బిందాని సురేష్, రమేష్, భాస్కర్, సుకుమార్, శ్రీనివాస్, పసలపూడి పండు తదితరులు పాల్గొన్నారు.

# ట్రై సైకిళ్ళు అందించిన కలక్టర్ మురళీధర్ రెడ్డి



కాకినాడ: విభిన్న ప్రతిభావంతులు తమ దైనందిన కార్యక్రమాలు సజావుగా చేసుకునే విధంగా ట్రైసైకిళ్ళు అందిస్తున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.బుధవారం కలక్టర్ కార్యాలయ ఆవరణలో విభిన్న ప్రతిభావంతునికి ట్రై సైకిల్ అందజేసారు.కాకినాడ మల్లి ఖార్జున నగర్‌కు చెందిన రెడ్డి రాంబాబు తాను అనారోగ్యంతో ఉన్నానని,అంగవైకల్యం ఉందని, దైనందిన కార్యక్రమాలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నానని తనకు మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయాలని కలక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.దీనిపై స్పందించిన కలక్టర్ వెంటనే ట్రైసైకిల్‌ను తెప్పించి రాంబాబుకు అందజేసారు.ఆరోగ్య విషయం వాకబు చేసి అవసరమైన చికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రిలో తీసుకోవాలని సూచించారు. ఆరువేల విలువగల ట్రైసైకిల్ అడిగిన వెంటనే వెంటనే కలక్టర్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని రెడ్డిబాబు ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ సిహెచ్ సత్తిబాబు, లబ్ధిదారుని భార్యసత్యవతి పాల్గొన్నారు. ద్విచక్రవాహనాల షెడ్ ప్రారంభించన కలక్టర్ కాకినాడ కలక్టరేట్ కార్యాలయంలో నిర్మించిన ద్విచక్ర వాహనాల షెడ్‌ను బుధవారం కలక్టర్ మురళీధర్ రెడ్డి ప్రారంభించారు.

జిల్లా నలుమూలల నుండి వివిధ పనుల నిమిత్తం కలక్టర్‌కార్యాలయానికి వచ్చే వాహన దారుల సౌకర్యార్ధం వాహనాల నిలిపే షెడ్‌ను నిర్మించడం జరిగిందని కలక్టర్ తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్ధం ట్రైసైకిల్స్ కూడాఅందుబాటులో ఉంచామని కలక్టర్ తెలిపారు.

# మీడియా స్వేచ్ఛను హరించే జీవోలను రద్దు చేయాలి

**కాకినాడ కలెక్టరేట్ ఎదుట ఎపిడబ్ల్యుజెఎఫ్ ధర్నా**
**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**




కాకినాడ: మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2430, 938 జీవోలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) తూర్పుగోదావరి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం కాకినాడ కలెక్టరేట్ ఎదుట జిల్లా నుండి భారీగా తరలివచ్చిన జర్నలిస్టులతో ధర్నా చేపట్టారు. రాస్తారోకో నిర్వహించి పత్రిక స్వేచ్ఛను కాపాడాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీ గా బయల్దేరి జిల్లా కలెక్టర్ ఎం. మురళీధర్ రెడ్డికి ఫెడరేషన్ బృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్ రాజు, జిల్లా అధ్యక్షులు అల్లుమల్లు ఏలియా, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ ప్రజస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగానికి విరుద్ధంగా మీడియా స్వేచ్ఛను హరించే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2430, 938 జీవోలు ఉన్నాయన్నారు. మీడియా గొంతు నొక్కే జీవోలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులు ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మున్నీ, హరి, ఏపిబిజేఏ కార్యదర్శి బంగ్రరాజు, ఫెడరేషన్ జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, జిల్లా జాయింట్ సెక్రటరీ వి.రవికుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి కర్రి ధర్మరాజు, కాకినాడ సిటి అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి గోపి, ఫెడరేషన్ నాయకులు వంశీ, సూర్యనారాయణ, జెడి శ్రీనివాస్, షేక్ ఉస్మాన్ బాషా, రాజవొమ్మంగి ధర్మరాజు, సుదర్శన్, వుంద్రు సత్యనారాయణ, షేక్. వల్లీ, బింధాని సురేష్, రమేష్, సుకుమార్, పసలపూడి పండు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు చంద్రంపాలెం విద్యార్థులు




మధురవాడ, పోటీలు ఎలాంటివైనా గెలుపు బాటలో దూసుకుపోతున్నారు చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీ క్రిష్ణ పురం ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ నందు మంగళవారం జరిగిన రగ్బీ సెలక్షన్స్లో అండర్ - 17 బాల బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచి నెల్లూరులో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు వివరాల్లోకి వెళితే చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దివాకర్, మణికంఠ, కిరణ్, డీ లావణ్య, అనూష, భాగ్యలక్ష్మి, శ్యామల ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ పెంటకోట రాము తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఎం రాజబాబు, జయప్రద, సిబ్బంది, పాఠశాల చైర్మన్ శ్రీనివాసరావు, ఇతర సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# గ్రంధాలయ వారోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కోటవురట్ల: శాఖా గ్రంధాలయంలో ఈ నెల 14 నుంచి 52వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంధాలయాధికారి అప్పలనాయుడు తెలిపారు. 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ జయంతి, నివాళి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దేశ అభ్యున్నతికి నెహ్రూ చేసిన సేవలపై విద్యార్థులకు వ్యాసరచ పోటీ, 15న పుస్తక ప్రదర్శన, సభ్యత్వ నమోదు, స్వచ్ఛభారత్ అంశంపై చిత్రలేఖన పోటీ, 16న గ్రంధాలయాలు వాటి ప్రయోజనాలపై హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరన పోటీ, కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీ, 17న పుస్తక ప్రదర్శన, గ్రంధాలయ ప్రముఖులకు నివాళి, హైస్కూల్ విద్యార్థులకు సమాజంలో గ్రంధాలయాల ప్రాముఖ్యతపై క్విజ్, 19న ఇందిరాగాంధీ జయంతి, మహిళలకు ముగ్గుల పోట, 20న ముగింపు సభ, విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పోటీల్లో పాల్గనాలని కోరారు.

# ఇసుక పాలసీ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

నర్సీపట్నం: తక్షణమే ఇసుక పాలసీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐ, సిపిఎం నాయకులు నర్సీపట్నం మండలం గబ్బాడలో ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఇసుక పాలసీ విధానం పెట్టి భవన నిర్మాణ కార్మికుల ఆత్మహత్యలకు కారణమౌతున్నారన్నారు.

దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి వహించాలన్నారు. ఇసుక పాలసీని రద్దు చేసి ఉచితంగా ఇసుకను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, జి.గురుబాబు, నర్సీపట్నం పట్టణ కార్యదర్శి రుత్తల పెద్ద బుజ్జి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, నర్సీపట్నం రూరల్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, పట్టణ సభ్యులు శ్రీనివాస్‌చౌదరి, అంగన్వాడీ అసోసియేషన్ అధ్యక్షులు(ఏఐటియుసి) ఎం.అప్పలరాజు, సిపిఎం పార్టీ నాయకులు డి.సత్తిబాబు, సాపిరెడ్డి నారాయణమూర్తి, అడిగర్ల రాజు, శివ పాల్గొన్నారు.

# విఒఎల కాలపరిమితి సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి ఎమ్మెల్యే గణేష్ ఇంటి ముందు ఆందోళన

నర్సీపట్నం: విఒఎల కాలపరిమితి సర్క్యులర్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ప్రస్తుతం పని చేస్తున్న విఒఎలను కొనసాగించాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఇంటి ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న విఒఎలనే కొనసాగించాలని, ప్రభుత్వం ప్రకటించిన వేతనాన్ని చెల్లించేందుకు జిఒ విడుదల చేయటానికి సహకరించాలని కోరారు. కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. మా పొట్ట కొట్టే కొత్త నియామకాలు ఆపాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో విఒఎల జిల్లా సహాయ కార్యదర్శి జి.త్రినాధ్, పి.ఉమామహేశ్వరరావు, ఎస్.కుమారి, ఆర్.కమల తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# దేశంలో తెలుగు రాష్ట్రాలే ధాన్యాగారాలు 15 నుండి ఆనందభారతిలో ప్రదర్శన



కాకినాడ: దేశంలో బియ్యం ధాన్యాగారాలుగా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా రాష్ట్రాలు ప్రసిద్ధిగాంచాయని షైనీ ట్రేడ్ ఎక్స్‌పోజిషన్స్ ఆర్గనైజర్ ఎస్‌కె.బాజీ స్పష్టం చేసారు.బుధవారం కాకినాడ తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగానా రెండు తెలుగు రాష్ట్లాలో ప్రతిఏటా 131.68లక్షల టన్నుల బియాన్ని ఉత్పత్తి చేస్తుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 23 జిల్లాలలో వరి సాగు చేస్తారని అలాగే20 వేలకు పైగా రైస్ మిల్లులు ఉన్నాయనే అంచనా ఉందన్నారు.ఆనంద భారతి గ్రౌండ్‌లో ఈనెల 15 నుండి17 వరకు బియ్యం పరిశ్రమ రైస్‌టెక్ ఎక్స్పో, బియ్యం ప్రాసెసింగ్ టెక్నాలజీపై 29వ అంతర్జాతీయ ఎగ్జిబిషన్ అండ్ కాన్ఫరెన్స్ జరుగుతందన్నారు.ఈ అవకాశం రైస్ మిల్లర్స్ అందరూ వినియోగించుకోవాలని కాకినాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్రి రామారెడ్డి కోరారు.

# జీడి ఉత్పత్తిదార్ల సంఘం కార్యవర్గం ఎంపిక

గొలుగొండ: ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహణ జరుగుతున్న జీడి ఉత్పత్తిదార్ల సంఘం కార్యవర్గం ఎంపిక బుధవారం ఐకెపి కార్యాలయంలో నిర్వహించారు. పాత అధ్యక్షులు చిట్ల అప్పారావు, ఎఫ్‌బిఒ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో 120 సంఘాలు ఉండగా సుమారుగా 400 మంది రైతులు హాజరయ్యారు. అధ్యక్ష, కార్యదర్శులు కోసం 24 పంచాయతీల్లో ఉత్పత్తిదార్ల సంఘం సభ్యులు పోటీ పడ్డారు. ఇందులో చిన్నయ్యపాలెంకు చెందిన బడ్డు రమణ అధ్యక్షులుగా, పుత్తడిగైరంపేటకు చెందిన పత్తి రమణ కార్యదర్శిగా, కోశాధికారిగా సాలికమల్లవరంకు చెందిన పి.మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎం.రాంబాబు, ఉప కార్యదర్శిగా కొమిరకు చెందిన కచ్చాలలక్ష్మణమూర్తి, జీడి రైతుల ఉత్పత్తిదార్లు సంఘం సభ్యులు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసిలు నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్‌పిపికి పితృవియోగం - పరామర్శించిన రాష్ట్ర పియుసి చైర్మన్ చిర్ల

రావులపాలెం: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మాజీ ఎమ్‌పిపి కోట చెల్లయ్య తండ్రి కోట వెంకటేశ్వరరావును రాష్ట్ర పియుసి చైర్మన్ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. బుధవారం రావులపాలెంలో పర్యటించి మాజీ ఎమ్‌పిపి కోట చెల్లయ్య స్వగృహానికి వెళ్ళి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే ఇటీవల మృతి చెందిన ద్వారంపూడి చిన సత్తిరెడ్డి స్వగృహానికి వెళ్ళి కుమారుడు భగవాన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పరిధి గోపాలపురానికి చెందిన మైగాపుల సుబ్బారావు మృతి చెందగా ఆయన నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ జల్లా పరిషత్ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్, వైఎస్సార్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గొల్లపల్లి డేవిడ్‌రాజు, మార్గన గంగాధర్, రుద్రరాజు రమేష్ రాజు, సిఆర్‌సి ప్రధాన కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి, ద్వారంపూడి సుధాకరరెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## పరిశుభ్ర, ప్లాస్టిక్ రహిత భారతదేశం

# అందరి లక్ష్యం కావాలి

### కేంద్ర హోం శాఖ సహాయమంత్రి జి.కిషన్‌రెడ్డి



విశాఖపట్నం: పరిశుభ్ర (స్వచ్ఛ), ప్లాస్టిక్ రహిత భారతదేశం మనందరి లక్ష్యం కావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్.కె.బీచ్‌లో బుధవారం బీచ్ క్లీన్లీనెస్ కెంపెయిన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అందరు, అన్ని సంస్థలు స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ భారత్ సాధన లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రారంభించిన స్వచ్ఛ భారత్ ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయి స్వచ్ఛత వైపు అడుగులు పడుతున్నాయని అభిప్రాయపడ్డారు. దేశంలోని పౌరులందరు చిన్నా పెద్ద తరతమ భేదాలు లేకుండా స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్ కార్యక్రమములో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఒన్‌టైం ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యామ్నాయంగా క్లాత్, పేపర్ బ్యాగ్‌లను వినియోగించాలని కోరారు. ప్లాస్టిక్ కారణంగా పశువులు మరణిస్తున్నాయని, మనుషులు క్యాన్సర్‌వంటి వ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బీచ్‌లను అందంగా, సుందరంగా తీర్చిదిద్ది, పర్యాటకులను ఆకర్షించడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. స్వచ్ఛతతోనే దోమల నివారణ, పర్యావరణ పరిరక్షణ నిరంతర ప్రక్రియ కావాలని అభిలషించారు. దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని తద్వారా బహిరంగ మలమూత్ర విసర్జన ఆగిందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ విశాఖ నగర జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్, స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాలను గురించి వివరించారు.

కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కన్నా లక్ష్మినారాయణ, ఎంఎల్‌సి పి.ఎన్.వి.మాధవ్, మాజీ ఎంపి కె. హరిబాబు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన, సిఎంఓహెచ్ డా॥ ఎ.హేమంత్, ఎడిసి వి. సన్యాసిరావు, పారా మిలటరీ దళాలు, సిఆర్‌పిఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్, సిఐఎస్ఎఫ్, విశాఖ పోర్టు ట్రస్ట్‌కు చెందిన విభాగాలు స్వచ్ఛ బీచ్ అభియాన్‌లో పాల్గొన్నారు.

## తప్పును రుజువు చేస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా

### రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కృష్ణదాస్

శ్రీకాకుళం : అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తున్నట్లు వైకాపా నాయకుల జాబితాలో తన పేరును టిడిపి ప్రస్తావించడం పట్ల రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కృష్ణదాస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవితమే కాకుండా తన వ్యక్తిగత జీవితం కూడా నరసన్నపేట నియోజకవర్గ ప్రజలకు తెరచిన పుస్తకం వంటిదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. చట్ట విరుద్ధమైన వ్యాపారాలు, కార్యకలాపాల్లో తన కుటుంబం ఏనాడు లేదని అటువంటి వాటిని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించే ప్రసక్తి లేదన్నారు. రాజకీయ వ్యక్తిత్వ విలువలకు కట్టుబడి పనిచేస్తున్న వ్యక్తి గా తన పట్ల ఉన్న ప్రేమాభిమానాల వల్లే జగన్ తనకు మంత్రి పదవి ఇచ్చారని కృష్ణదాస్ చెప్పారు. ఆయనకు మచ్చ తెచ్చే పని జీవితంలో చేయనని అన్నారు. తనపై చేసిన ఆరోపణలను రుజువు చేస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. చరిత్ర గల వాళ్ళు, అవినీతిపరులు, బ్లాక్ మెయిలర్లు, అక్రమ కాంట్రాక్టర్లు, స్మగ్లర్లు, వ్యవస్థలను గౌరవించని దురహంకారులు టిడిపి ముసుగులో విడుదల చేసిన ఆరోపణల్లో వాస్తవం ఎంతో ప్రజలకు తెలుసునన్నారు. ప్రజలకు నాయకుడికి జవాబుదారి గానే తన రాజకీయాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఆరోపణలు చేసిన వారి జాతకాలు తన దగ్గర ఉన్నాయని, రుజువులు చూపిస్తే వారు, వారి నాయకుడు రాజకీయ సన్యాసం పుచ్చు కుంటారా నని కృష్ణదాస్ ప్రశ్నించారు.

## శ్రీచరణుల ఆశీస్సులు పొందిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



విశాఖపట్నం: షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య సంప్రదాయ విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠ ప్రాంగణంలో గల సకల దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజ్య స్వామి వారితో ఏకాంతంగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు ఆర్.శ్రీనివాస్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ : హిందూ ధర్మ ప్రచార యాత్రలో భాగంగా సాగర్‌రోడ్డులో విశాఖ శ్రీ శారదాపీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించిన దర్శించుకున్నారు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్న బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న , వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం టీఆర్ఎస్ ఇన్‌చార్జి చింతల రవి కుమార్, అభిమన్యు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరం శ్రీధర్, హైకోర్ట్ అడ్వకేట్ రాజేశ్వరరావు, టీటీడీ ఎల్ ఏ సి బోర్డు మెంబర్ పల్లపు రాము తదితరులు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి ఆశీస్సులు

- ఫిల్మ్‌నగర్‌లో పాదపూజా కార్యక్రమాలు
- హిందూ ధర్మ ప్రచార యాత్ర చేస్తున్న ఉత్తరాధికారి



స్వామివారి హిందూ ధర్మ ప్రచారయాత్ర ఫిల్మ్‌నగర్‌లో సాహితి ఎలివేటింగ్ లైఫ్‌స్టైల్ కార్యాలయంలో జరిగిన పాదపూజల్లో పాల్గొన్న స్వామివారు. స్వామివారికి పూలవర్షం కురిపిస్తూ, ఘనస్వాగతం పలికిన సాహితి ఎలివేటింగ్ లైఫ్‌స్టైల్ యాజమాన్యం, సిబ్బంది. స్వామివారికి పండ్లు, ఫలహారాలు సమర్పించి, ఘనంగా పాదపూజలు నిర్వహించారు.

అనంతరం భక్తులను ఆశీర్వదించి, అనుగ్రహభాషణం చేసిన స్వామివారు.

#### ఫిల్మ్‌నగర్‌లో పాదపూజల కార్యక్రమం

హైదరాబాద్ నగరంలో దిగ్విజయవంతంగా కొనసాగుతున్న శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి



బుధవారం విజయవాడలో భారతీయ జీవితబీమా సంస్థ ఛైర్మన్ ఏం కె కుమార్‌ని కలిసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

## గోటబాయ విజయాన్ని కాంక్షిస్తూ విజయోత్సవం

విశాఖపట్నం: శ్రీలంక అధ్యక్ష ఎన్నికలలో గోటబాయ రాజపక్స విజయాన్ని కాంక్షిస్తూ నగరంలోని ఓ హోటల్ లో మందస్తు విజయోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళ ముస్లింలు, ఇతర మైనార్టీ వర్గాల నాయకులు మాట్లాడుతూ శ్రీలంక ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులుగా ఇప్పటి వరకు ఆరుగురు పని చేశారన్నారు. నవంబర్ 16వ తేదీ తరువాత ఏడవ అధ్యక్షుడు సేవలను అందించనున్నారన్నారు. దేశంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ఉధృతంగా జరుగుతున్నాయని, భారీ సంఖ్యలో అభ్యర్థులు ఉన్నా సామర్థ్యం కలిగిన వారు రేసులో ముందంజలో ఉన్నారన్నారు. ఈ జాబితాలో గొటబాయ రాజపక్స ముందు వరుసలో ఉన్నారని మీడియా నివేదికలు వెల్లడిస్తున్నాయని చెప్పారు. అక్కడి పౌరులు మార్పును కోరుకుంటున్నారని, అదే సమయంలో రాజపక్స అభ్యర్థిత్వంను బలపరుస్తున్నారన్నారు. ఇతర రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ప్రచారానికి ధీటుగా, 'వైవిధ్యంగా ఆయన ప్రచారం చేస్తున్నారని, రక్షణ శాఖ సెక్రటరీగా సాధించిన విజయాలతో పాటుగా కొలంబోను అందంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి విజయాన్ని చేకూరుస్తుందన్నారు. తమిళ కమ్యూనిటీ మాత్రమే కాదని, ముస్లిం సహా మైనారిటీ కమ్యూనిటీలతో పాటుగా సింహళీయులు ఆయన గెలువాలని కాంక్షిస్తున్నారని తెలిపారు.

## అందరికీ సంక్షేమ ఫలాలు

విజయవాడ: విపక్షాలు అన్న వివక్ష లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ లక్ష్యమని దేవాదాయ శాఖా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా 36,39వ డివిజన్‌లో కోటి యాభై లక్షలతో ఏర్పాటుకానున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. 39వ డివిజన్‌లో రూ.30 లక్షలతో వర్షపు నీరు డైవర్షన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని 36వ డివిజన్ గత ఐదేళ్లలో రోడ్ల అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. 40వ డివిజన్‌లో ఉన్న మసీదు ముందు ఉన్న రోడ్డును సైతం పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఇంటి చుట్టూ కూడా రోడ్డు వేసుకోలేని దుస్థితి ఉండేదని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి అన్న రీతిలో సీఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు.

## హీరో రాజశేఖర్ కారుకు మరో ప్రమాదం



హైదరాబాద్: ప్రముఖ హీరో డాక్టర్ రాజశేఖర్ మరోసారి రోడ్డు ప్రమాదం నుంచి సురక్షితంగా తప్పించుకున్నారు. ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం నుంచి ఆయన క్షేమంగా బయటపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. రామెజీఫిల్మ్ సిటీ నుంచి తన కారులో ఇంటికి వస్తుండగా కారు టైరు పగిలి డివైడర్‌ను ఢీకొని, కారు పల్టీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారులోని ఎయిర్‌బ్యాగ్స్ సకాలంలో తెరుచుకోవడంతో ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారు. కారులో రాజశేఖర్ ఒక్కరే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రమాదం తర్వాత రాజశేఖర్ మరో కారులో వెళ్లిపోయినట్టు సమాచారం. ఆయనకు ఎటువంటి గాయాలు కాలేదని, ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

రెండేళ్ల క్రితం పీవీఎన్ఆర్ ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేలో జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి రాజశేఖర్ బయటపడ్డారు. తన కారుతో మరొకరి వాహనాన్ని ఆయన ఢీకొట్టారు. అయితే బాధితుడు రామిరెడ్డితో వివాదం పరిష్కరించుకోవడంతో పోలీసులు నమోదు చేయలేదు. క్రియేటివ్ ఎంటర్‌టైనర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ పతాకంపై జి. ధనుంజయన్ నిర్మిస్తున్న సినిమాలో ప్రస్తుతం రాజశేఖర్ నటిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి ప్రదీప్ కృష్ణమూర్తి దర్శకుడు.

## గత ఐదేళ్లలో ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించలేదా?

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కిల్లి కృపారాణి

శ్రీకాకుళం: గత ఐదేళ్లలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇసుకపై చేసిందేంటి?, టీడీపీ హయాంలో ఇసుకపై వందసార్లు క్యాబినెట్ సమావేశాలలో చర్చించామని, ఇసుకపై కొత్త పాలసీని ప్రవేశపెట్టామని చెప్పి.. ఇతర రాష్ట్రాలకు ఇసుకను అక్రమంగా తరలించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కిల్లి కృపారాణి ధ్వజమెత్తారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజల మన్ననలు పొందుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ఎలాగోలా బురద జల్లాలని చంద్రబాబు నాయుడు చూస్తున్నారని, ఏం దొరక్క చివరికి ఇసుకపై పడ్డారని అమె మండిపడ్డారు. వరదల వలన నదులు ఉధృతంగా ప్రవహించి.. ఇసుక తవ్వకాలకు ఆటంకం ఏర్పడటంతో కొంత ఇసుక కొరత వాస్తవమని తెలిపారు. ఇసుక మూలంగానే అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానంలో ప్రజలు కుర్చోబెట్టారని, చంద్రబాబు ఏం ముఖం పెట్టుకుని ఇప్పుడు దీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు.



గత ఐదేళ్లలో టీడీపీ ఎమ్మెల్యేలు జిల్లాలోని నది భూగర్భాలలో ఇసుక తవ్వేసి.. రాబందుల్లా దోచేయలేదా అని కృపారాణి మండిపడ్డారు. అక్రమ ఇసుక రవాణాని అడ్డుకోవడానికే ఏపీఎన్ఎండీసీ ద్వారా తవ్వకాలు చేసి.. స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఇసుక అందాలని సీఎం జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆమె వెల్లడించారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దని, కావాలనే భవన నిర్మాణ కార్మికులను రెచ్చగొట్టె కార్యక్రమాలు చేస్తున్నారని కిల్లి కృపారాణి పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను తక్షణమే ఆదుకోవాలి

- ఇప్పటికే చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
- ఆటో డ్రైవర్లను ఆదుకున్నట్టే వర్షాకాలంలో భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి
- లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి




విశాఖపట్నం: భవన నిర్మాణ కార్మికులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి డిమాండ్ చేశారు. బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సామాన్యునికి ఇసుక అందుబాటులోకి తీసుకువచ్చి ప్రభుత్వం నేరుగా అందించాలని కోరారు.

గత టీడీపీ ప్రభుత్వం చేసిన ఇసుక మాఫియా విధానాన్ని వైసీపీ కూడా చేస్తోందని ఆమె ఆరోపించారు. ఇసుక నిలుపుదల వలన లక్షలాది భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు ఇప్పటికేచాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, తక్షణమే ప్రభుత్వం వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటోడ్రైవర్లకు రూ. 10 వేలు పథకం మాదిరిగానే వర్షాకాలంలో భవన నిర్మాణ కార్మికులకు పారితోషికం కూడా ఇవ్వాలని ఆమె కోరారు. తక్షణమే ఇసుక విధానంలో మార్పు తీసుకువచ్చి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యడ్ల ఆదిరాజు, వజపర్తి శ్రీనివాసరావు, శంకు వెంకటేశ్వరరావు, గంపా గౌవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంకుశపాలకుడికి గుణపాఠం చెప్పాలి

### టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు

విజయవాడ: ప్రజలంతా ఏకమై నిరంకుశపాలకుడికి గుణపాఠం చెప్పాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. పీపీఏలను ఏపీ ప్రభుత్వం అగౌరవ పరచడంపై భారతదేశాన్ని జపాన్ అప్రమత్తం చేసిందన్నారు. ఏపీ మెడ్‌టెక్ జోన్ నిర్వీర్యంపై ఐరిష్ మీడియా కథనాన్ని ప్రచురించిందని గుర్తుచేశారు.

సింగపూర్ ప్రభుత్వం ఏపీతో ఒప్పందాన్ని రద్దుచేసుకోవడంపై... ఆర్థికవేత్తలు, విద్యావేత్తలు ప్రపంచానికి హెచ్చరికలు పంపుతున్నారని తెలిపారు.

తన మూర్ఖత్వంతో సీఎం జగన్ ఏపీని నాశనం చేయడమే కాకుండా... భారతదేశపు బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీస్తున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com